

# ఎల్లో సింగం
YELLOW SINGAM



డిజిటల్ న్యూస్ పేపర్ || ఎడిటర్ సూర్యచౌదరి

సంపుటి: 1 | సంచిక: 201 | పేజీలు 12 | వెల 4/- | ఆదివారం 20 జూలై 2025


# స్వచ్ఛాంధ్రతోనే స్వర్ణాంధ్ర



ప్లాస్టిక్ వ్యర్థాలపై యుద్ధానికి శ్రీకారం చుడుతూ... ఇంట్లో చెత్తను ఊడ్చినట్టుగానే నేర రాజకీయాలను బయటకు తేవాలన్న పిలుపుతో సీఎం చంద్రబాబు, తిరుపతి నుండి రాష్ట్రవ్యాప్తంగా ఒక శుభ్రత సందేశాన్ని విస్తరించారు. ప్లాస్టిక్ నిర్మూలన, గ్రీన్ ఎనర్జీ, పారిశుధ్య స్ఫూర్తితో సమాజాన్ని మేల్కొలిపే ప్రయత్నం ప్రారంభమైంది.

- ప్లాస్టిక్ భూతానికి ఎవరూ బలికావద్దు
- స్వచ్ఛతతోనే అభివృద్ధికి పునాది
- తిరుపతి నుంచి రాష్ట్రా వ్యాప్తంగా శుభ్రత యాత్రకు శ్రీకారం
- గ్రీన్ ఎనర్జీతోనే క్లీన్ ఆంధ్ర
- అక్టోబర్ 2 నాటికి చెత్త లేని ఆంధ్రప్రదేశ్
- అవార్డులు కాదు.. ఆదర్శం కావాలి
- పీ4 పేదలకు పరిరక్షణగా సీఎం సంకల్పం
- నేర రాజకీయాలు.. ప్రజల జీవితాలకు ముప్పు
- తిరుపతిలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర సభలో సీఎం చంద్రబాబు
- రేణిగుంటలో ఇంటిగ్రేటెడ్ వేస్ట్ ప్రాసెసింగ్ కేంద్రం పరిశీలన
- తిరుపతిలో కపిలేశ్వరస్వామి సన్నిదిలో సిబ్బందితో కలిసి శుభ్రం చేసిన సీఎం



తిరుపతి లో కంచి మఠ పీఠాధిపతి విజయేంద్రసరస్వతి స్వామీజీని కలిసి ఆశీస్సులు తీసుకున్న సీఎం చంద్రబాబు నాయుడు

# ప్రపంచ ఆర్థిక శక్తికి మూలస్తంభం ఐసీఏఐ




- వికసిత ఆంధ్ర లక్ష్యాన్ని వైపు చార్ట్ చేసిన లోకేష్!
- 2047 నాటికి 30 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యం
- అకౌంటింగ్ శక్తిగా ఐసీఏఐ, ఆర్థిక మౌలికంగా సీఏలు
- గుంటూరును 'చార్టర్డ్ అకౌంటెంట్స్ ఫ్యాక్టరీ'గా అభివృద్ధి చేద్దాం
- సీఏ కోర్సు కఠినమైనది.. కానీ భవిష్యత్తు బంగారమే
- సీఏలు కేవలం అంకెల కప్పులు కాదు - ఆర్థిక దిశానిర్దేశకులు
- చంద్రబాబు దార్శనికతతో, లోకేష్ కార్యచరణతో అభివృద్ధి
- ఐసీఏఐ భారత్‌లో నైతిక ఆర్థిక పాలనకు మౌలిక శక్తి
- గ్లోబల్ వృద్ధిలో ఐసీఏఐ, ప్రాంతీయ అభివృద్ధిలో ఏపి ముందంజ
- ఐసీఏఐ భాగస్వామ్యం కీలకం: మంత్రి లోకేష్

# ఎక్లాట్ @ విజయవాడ

- విజయవాడకు 1000 ఐటీ ఉద్యోగాల టార్గెట్
- చిన్న నగరాలే కొత్త గ్రోత్ ఇంజన్లు
- చంద్రబాబు బ్రాండ్‌కు గ్లోబల్ ఆదరణ
- ఆంధ్రా యువతకు ఐటీ జాబ్స్ గ్యారంటీ
- మహిళల కోసం మార్పు - ఇంటినుంచే మొదలు
- విజయం కోసం శ్రమే మార్గం: లోకేష్
- ఆంధ్రా - ఆరోగ్య టెక్నాలజీకి నూతన కేంద్రం
- ఎక్లాట్ కార్యాలయం ప్రారంభించిన లోకేష్




యెల్లో సింగం ప్రింట్ మీడియా మరియు ఎలక్ట్రానిక్ మీడియా

మేము నియామకం చేస్తున్నాము

వీడియో ఎడిటర్ కావలెను

ఆసక్తి కలవారు : మీ resume ను కింద ఉన్న వాట్సాప్ నెంబర్ కి సెండ్ చేయండి




Contact Us 99490 93032 యెల్లో సింగం ప్రింట్ మీడియా

# స్వచ్ఛాంధ్రతోనే స్వర్ణాంధ్ర

- ప్లాస్టిక్ భూతానికి ఎవరూ బలికావద్దు
- స్వచ్ఛతతోనే అభివృద్ధికి పునాది
- తిరుపతి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా శుభ్రత యాత్రకు శ్రీకారం
- గ్రీన్ ఎనర్జీతోనే క్లీన్ ఆంధ్ర
- అక్టోబర్ 2 నాటికి చెత్త లేని ఆంధ్రప్రదేశ్
- అవార్డులు కాదు... ఆదర్శం కావాలి
- పీ4 పేదలకు పరిరక్షణగా సీఎం సంకల్పం
- నేర రాజకీయాలు.. ప్రజల జీవితాలకు ముప్పు
- తిరుపతిలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర సభలో సీఎం చంద్రబాబు
- రేణిగుంటలో ఇంటిగ్రేటెడ్ వేస్ట్ ప్రాసెసింగ్ కేంద్రం పరిశీలన
- తిరుపతిలో కపిలేశ్వరస్వామి సన్నిదిలో సిబ్బందితో కలిసి శుభ్రం చేసిన సీఎం




**తిరుపతి, జూలై 19(ఎల్లో సింగం):** పర్యావరణాన్ని కాపాడుకోవాలంటే ప్లాస్టిక్ భూతాన్ని తరిమేయాలని సీఎం చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ ఎక్కువగా ఉపయోగిస్తే ప్రజలు క్యాన్సర్ బారిన పడే ప్రమాదం ఉందని అన్నారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా సీఎం చంద్రబాబు తిరుపతిలో పర్యటించారు. ముందుగా రేణిగుంట సమీపంలోని తూకివాకంలోని ఇంటిగ్రేటెడ్ వేస్ట్ ప్రాసెసింగ్ కేంద్రాన్ని అధికారులతో కలిసి పరిశీలించారు. ఆతర్వాత తిరుపతి బయలుదేరి వెళ్లి కపిలేశ్వరస్వామిని దర్శించు కుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ పారిశుధ్య సిబ్బందితో కలిసి పరిసరాలను శుభ్రం చేశారు. అనంతరం ప్రజావేదిక సభలో పాల్గొని ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.

## స్వచ్ఛాంధ్ర లక్ష్య సాధనలో భాగమవ్వండి

యువత ఉత్సాహం చూస్తుంటే సంతోషంగా ఉంది. యువతే ఈ దేశానికి సంపద. ప్రపంచంలో ఎక్కడ చూసినా నూటికి 30 శాతం మంది మనవారే ఉన్నారు. పిల్లల్ని చూస్తుంటే నా కాలేజీ రోజులు గుర్తొస్తున్నాయి. నేను కూడా తిరుపతిలోనే చదువుకున్నాను. తర్వాత ఎమ్మెల్యే అయ్యాను. అంచెలంచెలుగా ఎదిగి 4వ సారి ముఖ్యమంత్రి అయ్యానంటే ఏడుకొండల స్వామి ఆశీస్సులే కారణం. స్వచ్ఛాంధ్ర లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యవ్వాలి. మన ఇల్లు, పరిసరాలు శుభ్రం చేసుకోవాలి. పల్లెలు, పట్టణాలు, చెరువులు, ప్రభుత్వ కార్యాలయాలు, పరిశ్రమలు, ఆస్పత్రులు, విద్యాలయాల్లో ప్రతి నెలా మూడో శనివారం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నాం. పర్యావరణాన్ని మనం కాపాడుకుంటే ఆరోగ్యంగా ఉంటాము. చెట్లు విరివిగా నాటాలి.

## అవార్డులు పారిశుధ్య కార్మికుల కృషితోనే

'జాతీయస్థాయిలో మన రాష్ట్రానికి ఐదు స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులు రావడం సంతోషాన్ని ఇస్తోంది. స్వచ్ఛ్ సూపర్ లీగ్ 2024-25కు తిరుపతి, గుంటూరు, విజయవాడకు గుర్తింపు దక్కింది. ఇందులో విజయవాడ దేశంలోనే 4వ స్థానంలో నిలవడం ఆనందంగా ఉంది. అలాగే గార్బేజ్ ఫ్రీ సిటీల్లో విజయవాడ 7వ స్థానంలో నిలిచింది. సైమిత్ర సురక్షిత్షెహర్ కేటగిరీలో విశాఖపట్నంకు మొదటి ర్యాంక్ వచ్చింది. ప్రామిసింగ్ స్వచ్ఛ షెహర్‌గా రాజమండ్రికి గుర్తింపు దక్కింది. ఈ అవార్డులు రావడానికి కారణమైన పారిశుధ్య కార్మికులు, మున్సిపల్ ఉద్యోగులు, అధికారులు, ప్రజలు అందరికీ నా అభినందనలు తెలియజేస్తున్నాను. మీరే నిజమైన సమాజ సేవకులు. ప్లాస్టిక్‌ను నిర్మూలించాలనే థీమ్‌తో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర నిర్వహిస్తున్నాం' అని ముఖ్యమంత్రి తెలిపారు.

## ప్లాస్టిక్ భూతానికి ఎవరూ బలికావద్దు

'పర్యావరణానికి ప్లాస్టిక్ అతిపెద్ద భూతంగా తయారైంది. ఈ భూతానికి ఎవరూ బలికాకూడదు. ఉదయం పళ్లు తోముకునే బ్రష్ నుంచి ఆహారం తినే ప్లేట్ వరకు అన్నింటా ప్లాస్టిక్ ఉంది. రోజు వాడి పడేసే బాటిళ్లు, కప్పులు, కవర్లు ప్రమాదకరమైనవి. ఇవి నీటిని, నేలను కలుషితం చేస్తున్నాయి. క్యాన్సర్ రావడానికి ప్లాస్టిక్ కారణం. భూమిలో ప్లాస్టిక్ వ్యర్థాలు ఎక్కువై వర్షం నీరు భూమిలోకి ఇంకదు. మొక్కలు మొలకెత్తవు. నీటి మూలాలు మూసుకుపోతాయి. భూగర్భ జలాలు పడిపోతాయి. ప్లాస్టిక్ వినియోగం పెరిగే కొద్దీ పర్యావరణంపై ప్రతికూల ప్రభావం పడుతుంది. రోజూ తినే ఆహారం, నీటిలో మనకు తెలియకుండానే మైక్రో ప్లాస్టిక్స్ కలిసిపోతోంది' అని సీఎం వివరించారు.

## విషవాయులతో శ్వాస సంబంధిత వ్యాధులు

ప్లాస్టిక్ తయారీ సమయంలోనూ, వాటిని కాల్చినప్పుడు వెలువడే విష వాయువులు శ్వాస సంబంధిత వ్యాధులకు దారితీస్తున్నాయి. క్యాన్సర్ వంటి అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. ప్లాస్టిక్ వ్యర్థాలు నదులు, కాలువలు, చెరువులకు శాపంగా మారాయి. జలచరాల మనుగడకు ముప్పుగా మారుతోంది. 120 మైక్రాన్ కన్నా తక్కువున్న ప్లాస్టిక్ బాగ్స్, వాడి వదిలే కప్పులు, ప్లేట్ల వాడకాన్ని ప్రతి ఒక్కరూ మానేయాలి. ప్లాస్టిక్ బదులుగా గుడ్డ సంచులు, మెటల్ స్ట్రాలు, కంపోస్టబుల్ ప్లేట్లు వాడకాన్ని ప్రోత్సహించాలి' అని సీఎం పిలుపునిచ్చారు.

## ఆగస్టు15 నాటికి ప్లాస్టిక్ రహితంగా రాష్ట్ర సచివాలయం

'ఆగస్టు 15 నాటికి రాష్ట్ర సచివాలయాన్ని ప్లాస్టిక్ రహితంగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. అక్టోబర్ 2 కల్లా అన్ని మున్సిపల్ కార్పొరేషన్లు, డిసెంబర్ నాటికి రాష్ట్రమంతా దీన్ని అమలు చేస్తాం. సింగిల్-యూజ్ ప్లాస్టిక్ ను అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో నిషేధించాం. స్వయం సహాయ సంఘాల ద్వారా గుడ్డ సంచులు పంపిణీ చేస్తు న్నాం. ఈ ప్రపంచంలో ఏదీ వేస్ట్ కాదు. ప్రతి దాని నుంచి సంపద సృష్టించవచ్చు. స్వచ్ఛతలో తిరుపతికి అవార్డు వచ్చింది. తిరుపతి పవిత్రమైన పుణ్యక్షేత్రం. దేశవిదేశాల నుంచి ఇక్కడి వస్తారు. ఈ ప్రాంతం పరిశుభ్రంగా లేకుంటే మనపై మంచి అభిప్రాయం ఉండదని సీఎం తెలిపారు.

## స్వచ్ఛాంధ్రతోనే స్వర్ణాంధ్ర

'స్వర్ణాంధ్ర సాధించాలంటే ముందు స్వచ్ఛాంధ్ర సాధించాలి. దీనికోసం సర్క్యులర్ ఎకానమీకి నాంది పలకాలి. సర్క్యులర్ ఎకానమీకి నమూనాగా తూకివాకంలో 300 ఎకరాల్లో ఇండస్ట్రియల్ పార్కు పెట్టాం. వినియోగించిన నీటిని లిక్విడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ కింద పరిశుభ్రం చేసి పొలాలకు పంపుతాం. లక్షలు,కోట్లు పెట్టి కొనుగోలు చేసిన కార్లలో వచ్చి చెత్తను రోడ్లపై వేస్తారు. మనం పీల్చే గాలి బయటనుంచే కదా వచ్చేది? దాన్ని కలుషితం చేస్తే పీల్చి అనారోగ్య పాలవుతాం' అని సీఎం అన్నారు.

## అక్టోబర్ 2 నాటికి పేరుకు పోయిన చెత్త తొలగింపు

'123 మున్సిపాలిటీల్లో ప్లాస్టిక్ వేరు వేసే కేంద్రాలు ఏర్పాటు చేశాం. ప్రతీ రోజూ 8,899 టన్నుల వ్యర్థాలు వస్తున్నాయి.ఇందులో తడి వ్యర్థాలు 5,496 టన్నులు, పొడి వ్యర్థాలు 3,403టన్నులుగా ఉంది. వీటి తరలింపు, రీయూజ్ సమర్థంగా జరుగుతోంది. గత ప్రభుత్వం చెత్త మీద పన్ను వేయడంపై పెట్టిన శ్రద్ధ తొలగింపుపై పెట్టలేదు. 86 లక్షల

తరువాయి 3లో..



## విలేకరులు కావలెను..

"ఎల్లో సింగం" తెలుగు దినపత్రికకు ఆంధ్రప్రదేశ్ లోని అన్ని జిల్లాలకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్స్, అన్ని నియోజకవర్గాలకు ఆర్.సి ఇంచార్జ్ లు మరియు అన్ని మండలాలకు యంగ్ అండ్ డైనమిక్ రిపోర్టర్లు కావలెను..

చంద్రబాబు.. ఈ పేరు వింటేనే మనకు గుర్తొచ్చేది ఓ విజన్. ఓ నాయకుడిగా దూరదృష్టితో ఎప్పుడూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లేలా నిరంతరం పరితపిస్తూ శ్రమిస్తుంటారు. ఆయనో విజనరీ లీడర్. అనుక్షణం కష్టపడే తత్వం ఆయన సొంతం. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు.. జాతీయ రాజకీయాల్లోనూ ఆయనకంటూ ఒక ప్రత్యేక స్థానం ఉంది. ఇది కాదనలేని సత్యం. ఏడు పదుల వయస్సులోనూ అలుపెరుగని రాజకీయ నాయకుడు ఆయన. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల అభ్యున్నతి కోసం ఆయన నడుస్తున్న బాట అందరికీ మేలుకొలుపు. చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలోనీ కొత్తగా కొలువుతీరిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, ప్రజలకు అందిస్తున్న పథకాలు ఎప్పటికప్పుడు "ఎల్లో సింగం" దినపత్రిక మీకు అందించబడుతుంది.. రాష్ట్ర ప్రభుత్వానికి మా వంతు బాధ్యతగా రాష్ట్ర మంత్రి మండలి తీసుకునే నిర్ణయాలు, ప్రభుత్వ పథకాలను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేసి ఆ పథకాలపై వారికి అవగాహన కల్పించి ప్రభుత్వంపై మంచి ఉద్దేశం కలిగించే విధంగా "ఎల్లో సింగం" ముందుకు వెళుతుంది. చంద్రబాబు నాయుడు గారి ఆశయాలు, ఆలోచనలు అనుగుణంగా మన రాష్ట్ర అభివృద్ధి కోసం "ఎల్లో సింగం" తో కలిసి ముందుకు వెళ్లాలనుకునే ఆసక్తి ఉన్న యువతీ, యువకులు మా దినపత్రికలో జాయిన్ అవ్వగలరు...

నిజాలను నిర్భయంగా వెలికితీసి, ప్రజలకు ప్రభుత్వానికి వారధిలాగా పనిచేసి, జర్నలిజం విలువలను కాపాడుతూ, తెలుగు ప్రజల లోగిళ్లలో, తెలుగు ప్రజల కోసం జర్నలిస్టుల గుండె చప్పుడుగా అమరావతి కేంద్రంగా దిగ్విజయంగా ప్రచురితమవుతున్న "ఎల్లో సింగం" దినపత్రిక కు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు, ఆర్.సి. ఇన్చార్జ్ లు మరియు అన్ని మండలా లకు యంగ్ అండ్ డైనమిక్ రిపోర్టర్లు కావలెను.

**మీరు పంపవలసినవి:**

1. బయోడేటా 2. ఆధార్ కార్డ్ 3. పాస్పోర్ట్ ఫోటో
4. గతంలో మీరు పని చేసినచో ఐడి కార్డ్

మీ వివరాలను ఈ క్రింది వాట్సప్ కు పంపగలరు: 99490 93032
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 99490 93032
మీ వివరాలను ఈ క్రింది మెయిల్ కు పంపగలరు..
Email Id: yellowsingamcbn@gmail.com
Website : https://www.yellowsingam.com

# స్వచ్ఛాంధ్రతోనే స్వర్ణాంధ్ర

2వ పేజీ తరువాయి..

మెట్రిక్ టన్నుల చెత్త వేసి పోయింది. అక్టోబర్ 2నాటికి 86లక్షల మెట్రిక్ టన్నుల చెత్త తీయిస్తాం. ఈ ఏడాది డిసెంబర్‌కు 100 శాతం చెత్త క్లియర్ చేస్తాం.

### గ్రీన్ ఎనర్జీపై ప్రత్యేక దృష్టి

'చిన్నప్పుడు కరెంటు లేక లాంతర్ వెలుతురులోనే చదువుకున్నాను. నేడు ఇంటిపైనే సోలార్ కరెంటు ఉత్పత్తి జరుగుతోంది. 20 లక్షల ఇళ్లపై సోలార్ కరెంటు అనుమతించాం. ఇల్లు, ఆఫీస్, పొలాలు కరెంటు ఉత్పత్తి చేసే కేంద్రాలుగా తయారవుతున్నాయి. ఒకప్పుడు కరెంటు బొగ్గుతో తయారయ్యేది. నేడు విండ్ కరెంటు వచ్చింది. గ్రీన్ ఎనర్జీపై నేను శ్రద్ధ పెట్టాను. గ్లోబల్ వార్మింగ్ వల్ల అనేక సమస్యలు వస్తున్నాయి. దీనికి పరిష్కారం గ్రీన్ ఎనర్జీనే' అని ముఖ్యమంత్రి అన్నారు.

### ఇంట్లో చెత్తను ఊడ్చినట్లుగానే నేరస్తులనూ ఊడ్చేయండి

'రాజకీయాలు కలుషితమయ్యాయి. నేర చరిత్ర ఉన్న వారు రాజకీయాల్లోకి వచ్చారు. ప్రజల ఆస్తులను కబ్జా చేస్తున్నారు. మీ ఇంట్లో చెత్తను ఊడ్చేసినట్లుగానే రాజకీయాల్లో ఉన్న మలినాన్ని కూడా క్లీన్ చేయాలి. నేర రాజకీయాలు మనకు అవసరమా? వాటిని అడ్డుకోలేమా? ప్రజలు ఆలోచన చేయాలి. 2019 ఎన్నికలకు ముందు నేను మోసపోయాను. సాక్షి అని పత్రిక పెట్టారు. దాంతో చేసేవన్నీ వెధవ పనులే. పేరు మాత్రం సాక్షి. బాబాయ్ గుండెపోటుతో చనిపోయాడని సాక్షిలో వేశారు. సాయంత్రానికి గొడ్డలిపోటు అని డ్రామాలాడారు. చివరకు నారాసుర చరిత్ర అని నా చేతిలో కత్తి పెట్టి పత్రికలో రాశారు. ప్రజలు అయ్యో పాపం అనుకున్నారు. మళ్లీ మళ్లీ మోసం చేస్తే మనం మోసపోవాలా' అని సీఎం ప్రశ్నించారు.

### చిత్తూరులో పులివెందుల రాజకీయం

ఇటీవల బంగారుపాళ్యం రైతుల దగ్గరకు వచ్చి హడావుడి చేశాడు. మన ప్రభుత్వం రైతులను ఆదుకోవాలనే సదుద్ధేశంతో టన్ను మామిడికి టన్నుకు రూ.12 వేలు ఇచ్చేలా చేసింది. ప్రభుత్వం తరపున రూ.4 వేలు, కొనుగోలుదారులు రూ.8 వేలు చెల్లించే ఏర్పాట్లు చేశాం. రైతుల పరామర్శకు వచ్చి రోడ్లపై మామిడి పండ్లు పోసి పులివెందుల రాజకీయం చేశాడు. హత్యా రాజకీయాలు నా జీవితంలో లేవు. రాష్ట్రంలో శాంతిభద్రతలు కాపాడాలని, ప్రజలకు భద్రతకు కల్పించాలని భావించాను. హింసా రాజకీయాలు నా దగ్గర కుదరవు. గత ఐదేళ్లలో ప్రజలకు స్వేచ్ఛ లేదు. ఎన్డీఏ వచ్చాక ప్రజలు సంతోషంగా ఉన్నారు' అని అన్నారు.

### ప్రాజెక్టులు పూర్తిచేసి రుణం తీర్చుంటా

'రాయలసీమకు నీళ్లు తెచ్చింది టీడీపీనే. హంద్రీనీవా, నగరి, గాలేరు, తెలుగుగంగ ప్రారంభించింది ఎన్టీఆర్ . తెలుగుగంగ ద్వారా తిరుపతికి నీరు అందించాం. తిరుపతిలో గరుడ వారధి నిర్మించి మేమే. వారధిని అలిపిరి వరకూ తీసుకెళ్తే ఆ దుర్మార్గులు మధ్యలో ఆపే ప్రయత్నం చేశారు. అవిలాల చెరువు సుందరీకరణను అడ్డుకున్నారు. రూ.3,850 కోట్లతో హంద్రీనీవా పనులు చేసి నీళ్లు విడుదల చేశాను. త్వరలో కుప్పం వరకూ నీరు అందిస్తాం. వెంకన్న చెంతకు హంద్రీనీవా నీరు వస్తుంది. మల్లెమడుగు ప్రాజెక్టు, బాలాజీ రిజర్వాయర్ రావాలి. మూలపేట చెరువు, కల్యాణ డ్యామ్‌కు నీళ్లు తీసుకొస్తాం. సోమశిల , స్వర్ణముఖి లింక్ కెనాల్ తీసుకొచ్చి వాటిని బాలాజీ రిజర్వాయర్‌కు కలుపుతాం. వీటిమధ్యలో వేణుగోపాల సాగర్ వస్తుంది. ఈ ప్రాజెక్టులన్నీ పూర్తిచేసి నేను పుట్టిన చిత్తూరుజిల్లా రుణం తీర్చుకుంటా' అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

### పేద పిల్లలకు కుటుంబ పెద్దగా ఉంటా

పేదపిల్లలకు కుటుంబ పెద్దలా తాను అండగా ఉంటానని, ఇది దేవుడు తనకు ఇచ్చిన అవకాశమని సీఎం చంద్రబాబు అన్నారు. ప్రజావేదిక సభలో పీ4 కార్యక్రమంపై సీఎం మాట్లాడారు. 'రాష్ట్రంలో 15 లక్షల నుంచి 20 లక్షల పేదకుటుంబాలను పైకి తీసుకురావాలన్న సంకల్పంతో ముందుకెళ్తున్నాం. 2029 నాటికికి పేదరికం లేని రాష్ట్రంగా ఏపీ ఆవిష్కృతం కావాలన్నది నా ఆశయం. ఈ పీ4 కార్యక్రమం ప్రపంచానికే ఆదర్శంగా నిలుస్తుంది. ఆ వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో పీ4 కార్యక్రమం సాకారమవుతుంది. బంగారం లాంటి పిల్లలకు చేయూతనిస్తే వారిలో విశ్వాసం పెరిగి మరో 10మందికి సాయం చేసే శక్తి వస్తుంది. పిల్లలకు అవకాశం కల్పించే బాధ్యత నాది.. పైకొచ్చే బాధ్యత వారిది. ఇంతకంటే సంతోషం మరొకటి ఉండదు. నిన్ననే 40 మంది పారిశ్రామిక వేత్తలో సమావేశమయ్యాను. వారు వేల కుటుంబాలను దత్తత తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నారని సీఎం అన్నారు.

**బంగారు కుటుంబానికి ఎంపికైన డి.వినూత మాట్లాడుతూ...**

నేను ఇంటర్ బైపీసీలో 986 మార్కులు సాధించాను. ప్రస్తుతం లాంగ్ టర్మ్ కోచింగ్ తీసుకుంటున్నాను. నా చెల్లి అనిత ఇంటర్ పూర్తి చేసింది. నా తమ్ముడు గణేష్ 10వ తరగతి చదవుతున్నారు. మా అమ్మను 2014లో, నాన్నను కరోనా సమయంలో కోల్పోయాం. నాయనమ్మ, తాతయ్య సహకారంతో చదువుకుటుంటున్నాం. నేను మెడిసిన్, నా చెల్లి, తమ్ముడు సివిల్స్ చదవాలన్నది కోరిక. మాకు దారి చూపిస్తే చదువుకుని మంచిస్థాయికి వెళ్లి మరో మార్గదర్శిగా మారతాం.

**రోటరీక్లబ్ ప్రెసిడెంట్ రాజేంద్ర శెట్టి :**

వెంకటేశ్వరస్వామి ఇచ్చిన వరం సీఎం చంద్రబాబు. పీ4 కార్యక్రమాన్ని మంచి విజన్‌తో చంద్రబాబు రూపొందించారు. ఈ పీ4 ద్వారా ఏపీ మోడల్ స్టేట్‌లా మారుతుంది. రోటరీ క్లబ్ తరపున వినూతను, ఆమె చెల్లి, తమ్ముడు చదువు బాధ్యతలను తీసుకుంటాం.

**ఈశ్వరి, బంగారు కుటుంబం:** 2019లో నా భర్త చనిపోయారు. నాకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. అత్తింటి వారు సహకరించడం లేదు. పెద్ద కుమారుడు 8, చిన్న కుమారుడు 5వ తరగతి చదువుతున్నారు. నా పిల్లలకు మంచి విద్యను అందించాలని కోరుతున్నాను.

శ్రీనివాస్, రాస్ విజ్ఞానకేంద్రం సీనియర్ శాస్త్రవేత్త:

ఈశ్వరికి మా సంస్థ ద్వారా బ్యూటిషియన్ కోర్సు అందించి ఆర్థికంగా బలపడేందుకు అవకాశం కల్పిస్తాం. ఆమె ఇద్దరు పిల్లలను మా సంస్థ ద్వారా చదివిస్తాం

# ఎక్లాట్ @ విజయవాడ

- ❑ విజయవాడకు 1000 ఐటీ ఉద్యోగాల టార్గెట్
- ❑ చిన్న నగరాలే కొత్త గ్రోత్ ఇంజన్లు
- ❑ చంద్రబాబు బ్రాండ్‌కు గ్లోబల్ ఆదరణ
- ❑ ఆంధ్రా యువతకు ఐటీ జాబ్స్ గ్యారంటీ
- ❑ మహిళల కోసం మార్పు - ఇంటినుంచే మొదలు
- ❑ విజయం కోసం శ్రమే మార్గం: లోకేష్
- ❑ ఆంధ్రా - ఆరోగ్య టెక్నాలజీకి నూతన కేంద్రం
- ❑ ఎక్లాట్ కార్యాలయం ప్రారంభించిన లోకేష్




**విజయవాడ, జూలై 19(ఎల్లో సింగం):**

ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి నగరం డిజిటల్ గ్రోత్ ఇంజన్‌గా ఎదగాలని కోరు కుంటున్నామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఉద్ఘాటించారు. వైద్య సాంకేతికత, సేవల రంగంలో ప్రపంచవ్యాప్తంగా పేరుగాంచిన ఎక్లాట్ హెల్త్ సొల్యూషన్స్ సంస్థ విజయవాడ గన్నవరం సమీపంలో కేసరపల్లిలోని మేధా హైటెక్ సిటీ భవనంలో నూతనంగా ఏర్పాటుచేసిన కార్యాలయాన్ని మంత్రి నారా లోకేష్ శనివారం రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేశారు. అంతకుముందు మేధ టవర్స్ ప్రాంగణానికి చేరుకున్న మంత్రి నారా లోకేష్‌కు నిర్వాహకులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ప్రాంగణంలో మంత్రి లోకేష్ మొక్కను నాటారు.

ఆరోగ్య సంరక్షణలో అమెరికాలోనే అతిపెద్ద వ్యవస్థను ఎక్లాట్ హెల్త్ సొల్యూషన్స్ కంపెనీ కలిగి ఉంది. రెవెన్యూ, డేటా అనలటిక్స్, ఏఐ ఆధారిత క్లినికల్ డాక్యుమెంటేషన్ సొల్యుషన్స్‌లో ఈ కంపెనీకి ప్రత్యేక గుర్తింపు ఉంది. మెడికల్ కోడింగ్, బిల్లింగ్, ఆడిటింగ్, క్లినికల్ డాక్యుమెంటేషన్, హెచ్‌సీసీ కోడింగ్, సాఫ్ట్‌వేర్ ఆధారిత పరిష్కారాల్లో ఎక్లాట్ హెల్త్ సొల్యూషన్స్ సంస్థకు నైపుణ్యం ఉంది. 2008లో కార్తీక్ పొల్సాని ఈ సంస్థను స్థాపించారు. స్నేహ పొల్సాని నేతృత్వంలో మరింత వేగంగా కంపెనీ తన కార్యకలాపాలను విస్తరిస్తోంది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా 3వేలకు పైగా నిపుణులను నియమించుకున్న ఈ సంస్థ మనదేశంలోని హైదరాబాద్, కరీంనగర్, లక్నో, ముంబై నగరాల్లో కంపెనీ తన కార్యకలాపాలను విస్తరించింది. విజయవాడలోని మేధ ఐటీ పార్క్‌లో 25వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో నూతన కార్యాలయాన్ని ఏర్పాటుచేశారు. స్థాపించిన రెండు నెలల్లోనే 300కు పైగా ఉద్యోగ నియామకాలు చేపట్టారు. వచ్చే ఏడాదిలోగా మరో వెయ్యి మందికి ఉద్యోగాలు కల్పించనున్నారు.

### విజయవాడకు గర్వకారణం

ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. విజయవాడలో మెడికల్ కోడింగ్ కంపెనీ ఎక్లాట్ హెల్త్ సొల్యూషన్స్ నూతన కార్యాలయాన్ని ప్రారంభించడాన్ని ఎంతో గౌరవంగా భావిస్తున్నానన్నారు. విజయవాడ నగరానికి ఇది ఎంతో గర్వకారణం కానుంది. అంతర్జాతీయ ఐటీ రంగంలో ఏపీ ఎదుగుతున్న తీరుకు ఇది నిదర్శనంగా నిలుస్తుంది. ముందుగా సంస్థ స్థాపకులు కార్తిక్ పోల్సాని, స్నేహ పోల్సానికి హృదయపూర్వక అభినందనలు. అందరూ మెగా నగరాలపై దృష్టి సారించగా.. మీరు చిన్న నగరాలపై నమ్మకం ఉంచారు. కొద్దిమందితో ప్రారంభమైన ఈ సంస్థ, ప్రస్తుతం 3500 మందికి పైగా ఉద్యోగులను కలిగి ఉంది. కరీంనగర్‌ను ఒక రిస్క్‌గా కాకుండా అవకాశంగా చూసి విజయవంతమయ్యారు. ఇప్పుడు అదే దృఢ సంకల్పంతో విజయవాడకు వచ్చారు. ఇది కేవలం కంపెనీ ప్రారంభం మాత్రమే కాదు.. ఎంతోమంది కలల ప్రారంభం. డిజిటల్ సాధికారతకు నాందిగా మంత్రి లోకేష్ అభివర్ణించారు.

### అభివృద్ధి వికేంద్రీకరణ మా నినాదం

ప్రారంభ దశలోనే ఎక్లాట్ సంస్థ 300 ఉద్యోగాలు కల్పించడం సంతోషంగా ఉంది. ఏడాదిలో వెయ్యి ఉద్యోగాలకు విస్తరించాలనే లక్ష్యాన్ని పెట్టుకున్నారు. విశాఖపట్నంను ప్రపంచ స్థాయి ఐటీ కేంద్రంగా అభివృద్ధి చేస్తాం. తిరుపతి, కాకినాడ, అనంతపురం, రాజమహేంద్రవరం, కర్నూలు, నెల్లూరు వంటి నగరాలు కూడా డిజిటల్ వృద్ధికి హబ్‌లుగా మారాలి. ఒకే రాజధాని అమరావతి, అభివృద్ధి వికేంద్రీకరణ మా నినాదం. అనంతపూర్‌కు కియాను తీసుకువచ్చాం. రెన్యూవబుల్ ఎనర్జీ సంస్థలు కర్నూలు, అనంతపురానికి తీసుకువస్తున్నాం. కడప, చిత్తూరుకు ఎలక్ట్రానిక్ మ్యానుఫ్యాక్చరింగ్ కంపెనీలు వచ్చాయి. నెల్లూరుకు ఎల్జీ, డైకిన్ కంపెనీలు వచ్చాయి. క్వాంటమ్ కంప్యూటింగ్‌కు అమరావతి కేంద్రం కానుంది. ఆసియాలోనే మొదటి 156 క్యూబిట్ క్వాంటమ్ కంప్యూటర్ అమరావతిలో ఏర్పాటుకానుంది. ఉత్తరాంధ్రలో ఫార్మా, గోదావరి జిల్లాల్లో ఆక్వాను అభివృద్ధి చేస్తాం. ఉత్తరాంధ్రకు ఇండియాలోనే అతిపెద్ద స్టీల్ కంపెనీ ఆర్సెల్లర్ మిట్టల్ రానుంది. మనకు దార్శనిక నాయకుడు చంద్రబాబు ఉండటం వరం. 20 ఏళ్ల ముందు జరిగేదాన్ని ఆయన ఇప్పుడు ఆలోచిస్తారని మంత్రి లోకేష్ అన్నారు.

### చంద్రబాబు బ్రాండ్ వల్లే కంపెనీల రాక

ఏపీలో భవిష్యత్‌లో విస్తృత అవకాశాలు రానున్నాయి. చాలామంది అడుగుతారు. కర్ణాటకకు బెంగళూరు ఉంది, తెలంగాణకు హైదరాబాద్, తమిళనాడుకు చెన్నై, ఆంధ్రప్రదేశ్‌కు ఏముందని అడుగుతారు. నా సమాధానం ఒకటే.. మాకు చంద్రబాబు బ్రాండ్ ఉందని చెబుతాను. నేడు ఏపీకి అనేక కంపెనీలు వస్తున్నాయంటే చంద్రబాబు బ్రాండే కారణం. చిత్తూరు జిల్లా జీడి నెల్లూరులో నేను యువగళం పాదయాత్ర చేస్తున్నప్పుడు బడ్డీకొట్టు నడుపుకునే ఓ మహిళను కలిశాను. ఆమె భర్త మద్యానికి బానిసై చనిపోయాడు. తన ఇద్దరు పిల్లలను కష్టపడి చదివిస్తున్నారు. ప్రభుత్వం ఏం చేయాలని ఆమెను అడిగితే చదువుకున్న పిల్లలకు ఉద్యోగాలు కల్పించాలని అడిగారు. ఆ ప్రభావంతోనే ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చాం. ఇప్పటికే 10 లక్షల ఉద్యోగాల కల్పనకు ఎంవోయూలు కుదుర్చుకున్నాం. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాల వల్లే ఇదంతా సాధ్యమవుతోంది. యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషిచేస్తోందని మంత్రి లోకేష్ తెలిపారు.

### విజయం కోసం నిరంతరం శ్రమించాలి

విజయానికి దగ్గరి దారులు లేవు. అందుకు యువత నిరంతరం శ్రమించాలి. నేను నా జీవితంలో కష్టమైన మార్గాన్ని ఎంచుకున్నా. టీడీపీ ఎప్పుడూ గెలవని మంగళగిరి నియోజకవర్గం నుంచి 2019లో పోటీచేసి 5300 ఓట్ల తేడాతో ఓడిపోయాను.మొదటి రోజు ఎంతో బాధపడ్డాను.తర్వాత ఐదేళ్ల పాటు శ్రమించి ప్రజల మనసు గెలుచుకున్నా. 2024 ఎన్నికల్లో ఏపీలోనే మూడో అత్యధిక మెజార్టీతో విజయం సాధించాను. జీవింతంలో అనేక ఇబ్బందులు, కష్టాలు ఉంటాయి. వాటన్నింటినీ అధిగమించాలని మంత్రి లోకేష్ పిలుపు ఇచ్చారు.

### మహిళలను కించపరిచే మాటలు మానుకోవాలి

మహిళలను కించపరిచే విధంగా చాలా మంది మాట్లాడతారు. ఆ పదాలకు ఫుల్ స్టాప్ పెట్టాలి. మన ఇంటి నుంచే మార్పు మొదలుకావాలి. గాజులు తొడుక్కున్నావా, చీర కట్టుకున్నావా, ఆడపిల్లలాగా ఏడవద్దు, అమ్మాయిలాగా ప్రవర్తించవద్దు అనే మాటలు ఎప్పుడు విన్నా నాకు బాధ కలుగుతుంది. దీనికి ఫుల్‌స్టాప్ పెట్టాల్సిన బాధ్యత ఇక్కడున్న మహిళలందరిపైనా ఉంది. ఇంట్లో ఎవరైనా ఈ పదాలు వాడితే వద్దని గట్టిగా చెప్పాలి. ఈ రోజు నేను ఈ స్థాయిలో ఉన్నానంటే దానికి కారణం మా అమ్మ. హెరిటేజ్ కంపెనీని మహిళలైన మా అమ్మ, బ్రాహ్మణి సమంవంతంగా నిర్వహిస్తున్నారు. ప్రతి ఒక్కరిలో ఆ శక్తి ఉంటుంది. ఈ రోజు నా క్రెడిట్ బిల్లు బ్రాహ్మణి చెల్లిస్తున్నారు. కార్తీక్ పొల్సాని, స్నేహ పొల్సానికి అభినందనలు. ఎక్కడున్నా తెలుగు ఆంత్రపెన్యూర్స్‌ను ప్రోత్సహిస్తామని మంత్రి లోకేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్లాట్ హెల్త్ సొల్యూషన్స్ సంస్థ వ్యవస్థాపకులు, సీఈవో కార్తీక్ పొల్సాని, సీవోవో స్నేహ పొల్సాని, ఇండియా వైస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ గుర్రం, మోహిత్ శ్రీవాస్తవ, విజయవాడ బ్రాంచ్ డీజీఎం సురేష్ రెడ్డితో పాటు ఎమ్మెల్యేలు యార్లగడ్డ వెంకట్రావు, వర్ల కుమార్ రాజా, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఆర్థిక శక్తికి మూలస్తంభం ఐసీఏఐ

- వికసిత ఆంధ్ర లక్ష్యాన్ని వైపు చార్ట్ చేసిన లోకేష్!
- 2047 నాటికి 30 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యం
- అకౌంటింగ్ శక్తిగా ఐసీఏఐ, ఆర్థిక మౌలికంగా సీఏలు
- గుంటూరును 'చార్టర్డ్ అకౌంటెంట్స్ ఫ్యాక్టరీ'గా అభివృద్ధి చేద్దాం
- సీఏ కోర్సు కఠినమైనది... కానీ భవిష్యత్తు బంగారమే
- సీఏలు కేవలం అంకెల కప్పులు కాదు ఆర్థిక దిశానిర్దేశకులు
- చంద్రబాబు దార్శనికతతో, లోకేష్ కార్యచరణతో అభివృద్ధి
- ఐసీఏఐ భారత్‌లో నైతిక ఆర్థిక పాలనకు మౌలిక శక్తి
- గ్లోబల్ వృద్ధిలో ఐసీఏఐ, ప్రాంతీయ అభివృద్ధిలో ఏపి ముందంజ
- ఐసీఏఐ భాగస్వామ్యం కీలకం: మంత్రి లోకేష్



**గుంటూరు, జూలై 19(ఎల్లో సింగం):**

ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసీఏఐ) అన్నది భారతదేశ మేధోశక్తికి వెన్నెముక లాంటిదని విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. ఐసీఏఐ స్థాపించి 76 సంవత్సరాలు నిండినా ఆ సంస్థ ఇప్పటికీ నిత్యయవ్వనంతో ఉరకలేసే చురుకుదనంతోనే ఉందన్నారు. ఇది భారతదేశంలో అతిపెద్ద సంస్థగా మాత్రమే కాదు, ప్రపంచంలోనే అతిపెద్ద అకౌంటింగ్ పవర్‌హౌస్‌గా ఉందని పేర్కొన్నారు. గుంటూరు బండ్లమూడి గార్డెన్స్‌లో ఐసీఏఐ గుంటూరు చాప్టర్ ఆధ్వర్యాన "స్ఫూర్తి" పేరుతో శనివారం నిర్వహించిన సీఏ విద్యార్థుల మెగా కాన్ఫరెన్స్‌కు మంత్రి లోకేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. ఐసీఏఐ ప్రపంచంలోనే అత్యంత గౌరవనీయమైన, విశ్వసనీయ సంస్థగా గుర్తింపు పొందిందన్నారు. ప్రపంచంలో ఫోరెన్సిక్ అకౌంటింగ్ ప్రమాణాలతో పనిచేస్తున్న మొట్టమొదటి సంస్థ ఇది. ఐసీఏఐ ద్వారా 10లక్షలమందికి పైగా చార్టర్డ్ అకౌంటింగ్ విద్యను అభ్యసిస్తుండగా, ప్రతిఏటా 2లక్షలమంది పరీక్షలు రాస్తున్నారు. 4.07 లక్షల మంది సభ్యులు, 54 విదేశీ చాప్టర్లు కలిగిన అతిపెద్ద సంస్థ ఐసీఏఐ. వ్యాపారం ఎక్కడ ఉంటే భారత్ అక్కడ ఉంటుంది, భారత్ ఎక్కడ ఉంటే అక్కడ ఐసీఏఐ ఉంటుందన్నారు.

**సీఏ కోర్సు నిబద్ధతతో కూడుకున్న విద్య**

భారతదేశం గర్వించదగిన ఐసీఏఐ కుటుంబసభ్యులు అందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు. నేను చార్టర్డ్ అకౌంటెంట్ కాకపోయినా స్టాన్‌ఫోర్డ్ ఎంబీఏ గ్రాడ్యుయేట్‌గా సీఏ ప్రాధాన్యత నాకు తెలుసు. ఇది కేవలం ఒక కోర్సు కాదు, నిబద్ధత కూడుకున్న విద్య. మా కుటుంబ వ్యాపారాల్లో చార్టర్డ్ అకౌంటెంట్ (సీఏ)ల కష్టాన్ని నేను ప్రత్యక్షంగా చూశాను. వ్యాపారాల్లో స్పష్టత లోపించినపుడు మేము సీఏ వైపే చూస్తాము. పాలనా వ్యవస్థలో బడ్జెట్ ఆమోదం ఉన్న ప్రతి ప్రభుత్వ ఫైల్‌కు ఆడిటర్ల ఆమోద ముద్ర అవసరం. వ్యవస్థపై నమ్మకం కోసం మేము చార్టర్డ్ అకౌంటెంట్‌పై ఆధారపడతాం. సీఏలు కేవలం సంఖ్యా విశ్లేషకులు మాత్రమే కాదు, వారు ఆర్థిక వృద్ధి చోదకులు. వారు వ్యాపారాలకు మూలధనాన్ని సేకరించడానికి, ఉద్యోగాలను సృష్టించడానికి సహాయం చేస్తారు. సేకరించిన ప్రతి రూపాయి, సృష్టించబడిన ప్రతి ఉద్యోగం వెనుక సీఏ పాత్ర ఉంటుంది. మా ప్రభుత్వం సీఏల ఇన్‌పుట్‌లకు విలువ ఇస్తుంది, పాలనా నిర్ణయాలలో మేము సీఏలను సంప్రదిస్తాము. మీరు బ్యాలెన్స్ షీట్‌లను మాత్రమే ధృవీకరించరు, రాష్ట్ర ఆర్థిక వెన్నెముకను తయారు చేస్తారు. న్యూ ఏజ్ సీఏ అనేది కాలిక్యులేటర్ కంటే ఎక్కువ. నేటి సీఏలు అధునాతన సాంకేతిక పరిజ్ఞానం, ప్రపంచవ్యాప్తంగా అవగాహన, ఏఐ ఆధారిత కమ్యూనికేషన్, నైతికత కలిగి ఉండాలని మంత్రి లోకేష్ సూచించారు.

**చార్టర్డ్ అకౌంటెంట్స్ ఫ్యాక్టరీ గుంటూరు**

భారతదేశ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఫ్యాక్టరీ గుంటూరు నగరం. ఆశ్చర్యకరంగా గుంటూరు నగరం వైద్యులు, ఇంజనీర్లకంటే ఎక్కువగా సీఏలను తయారుచేస్తోంది. ఇక్కడ డాక్టర్లు, ఇంజనీర్లకంటే సీఏ చదువుతున్న విద్యార్థుల సంఖ్య ఎక్కువ. 10వేల మంది వరకూ ఉంటారు. అత్యుత్తమ ప్రతిభ, అధిక ఉత్తీర్ణత శాతంతో సమున్నత లక్ష్యాలు కలిగిన చార్డర్డ్ అకౌంటెంట్లు గుంటూరుకే సొంతం. గుంటూరు నుండి గల్ఫ్, అమెరికా, ఆస్ట్రేలియా వరకు విస్తరించిన తెలుగు సీఏలు భారతదేశం గర్వపడేలా ప్రతిభను చాటుతున్నారు. సీఏ వృత్తిలో ప్రవేశించడం కష్టం. సీఏ కోర్సు కష్టతరమైనది అయినప్పటికీ యువతను ఉన్నత శిఖరాల్లో నిలబెడుతుంది. వజ్రాన్ని తయారుచేయడం ఎంతకష్టమో సీఏ డిగ్రీ సాధించడం కూడా అంతే కష్టమని మంత్రి లోకేష్ అభివర్ణించారు.

**ఆర్థికాభివృద్ధిలో సీఏల పాత్ర కీలకం**

వృత్తిపన్నులు, చట్టం, బ్యాంకింగ్, పెట్టుబడులు, సాంకేతికత, విధానం వంటి రంగాల్లో సీఏల పాత్ర విస్తరించి ఉంది. ప్రతి బ్యాలెన్స్ షీట్ వెనుక ఒక టాలెంట్ బ్రెయిన్ ఉంటుంది. ఆ బ్రెయిన్ పేరే చార్టర్డ్ ఎకౌంటెంట్. వికసిత్ భారత్‌లో భాగంగా 2047నాటికి 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అవతరించాలన్నది ప్రధాని మోదీ ఆకాంక్ష కాగా, అందులో 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ సాధించాలన్నది ఆంధ్రప్రదేశ్ లక్ష్యం. ఇది కఠినమైనది అయినప్పటికీ అసాధ్యం కాదు. భారతదేశానికి గర్వకారణంగా నిలిచే భవిష్యత్ ఆర్థిక వృద్ధిలో భాగస్వామి కావడం ఏపీ బాధ్యతగా భావిస్తోంది. దేశ ఆర్థికాభివృద్ధిలో ఏపీ ప్రస్తుత వాటా 4.85% కాగా, 2047 నాటికి 6.67%గా ఉండాలన్నది ప్రభుత్వ లక్ష్యం. గతంలో 10 నుంచి 12శాతం వరకు వృద్ధి రేటు సాధించిన మనం, నిర్ణీత లక్ష్యాన్ని చేరుకోవడానికి భవిష్యత్తులో 15శాతం వరకు వృద్ధిరేటు సాధించాల్సి ఉంటుంది. ఈ మహోన్నత లక్ష్యసాధనలో చార్టర్డ్ అకౌంటెంట్లు కీలకపాత్ర వహించాల్సి ఉందని మంత్రి లోకేష్ అన్నారు.

**క్వాంటమ్‌తో మారనున్న రూపురేఖలు**

సౌత్ ఆసియా లోనే మొట్టమొదటి క్వాంటమ్ కంప్యూటర్ జనవరిలో అమరావతిలో ఆవిష్కృతం కాబోతోంది. గతంలో జన్మభూమి, స్వయం సహాయక సంఘాలు, ఇ-గవర్నెన్స్, ఐటీ హబ్‌లతో రాష్ట్ర చిత్రపటాన్ని మార్చేసిన సీఎం చంద్రబాబునాయుడు... ఇప్పుడు క్వాంటమ్ వ్యాలీతో ఏపీ రూపురేఖలు మార్చబోతున్నారు. మేం మార్పుకోసం ఎదురు చూడకుండా ఇక్కడ నుంచే మార్పునకు శ్రీకారం చుడుతున్నాం. పెట్టుబడుల కోసం పొరుగు రాష్ట్రాలతో పోటీపడుతున్నాం. అభివృద్ధి కోసం పోటీపడతామే తప్ప.... రాజకీయ ఘర్షణ మా అభిమతం కాదు. అభివృద్ధి వికేంద్రీకరణ విధానంతో ముందుకు వెళ్తున్నాం. కర్నూలులో డ్రోన్ సిటీ, కడపలో స్టీల్ ప్లాంట్, విశాఖలో ఏఎన్ఎస్ఆర్, సత్వ జీసీసీలతో పాటు ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంటు రాబోతున్నాయని మంత్రి లోకేష్ తెలిపారు.

**చంద్రబాబు నుంచి స్ఫూర్తి పొందా**

నేను విజనరీ లీడర్ చంద్రబాబు నుంచి స్ఫూర్తి పొందాను. ఆయన 75ఏళ్ల వయసులో 25 ఏళ్ల యువకుడిలా పనిచేస్తున్నారు. మాన్యుఫాక్చరింగ్, ఎనర్జీ, ఐటి, ఫార్మా... అన్ని రంగాల్లో ఏపీని నెం.1 గా నిలపాలన్నదే మా లక్ష్యం. రాబోయే మూడేళ్లలో ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ తెచ్చేందుకు అవిశ్రాంతంగా కృషి చేస్తున్నా. యువత రాజకీయాల్లోకి రావాలి, తెలుగుదేశం పార్టీ యువత, విద్యావంతులను ప్రోత్సహిస్తుంది. మహిళా సాధికారిత ద్వారానే సమాజాభివృద్ధి సాధ్యం. మార్పు మన ఇంటి నుంచే ప్రారంభం కావాలి. 1992లో చంద్రబాబు ప్రారంభించిన హెరిటేజ్‌ను నా తల్లి భువనేశ్వరి, భార్య బ్రహ్మణి సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

**సీఏల భాగస్వామ్యంతో అవినీతికి చెక్**

నేటి ప్రపంచంలో ఐక్యూ మంచిది, ఈక్యూ మంచిది. కానీ టిక్యూ (టెక్ కోషెంట్) కూడా తప్పనిసరి. పదునుగా, నైతికంగా, తాజాగా ఉండండి. మీరే మా పెట్టుబడి. లక్ష్యసాధనపై దృష్టి కేంద్రీకరించి, ఆచరణాత్మకంగా, సానుకూలంగా ఉండండి. మీరు ఎంచుకున్న ప్రయాణం కష్టమైందే కానీ మీకు బంగారు భవిష్యత్తు ఉంటుంది. సీనియర్లు, మెంటార్లు, మెరుగైన ఎకోసిస్టమ్ ద్వారా మెళుకువలు నేర్చుకోండి. మీ తల్లిదండ్రులు మిమ్మల్ని నమ్ముతారు, మేము మిమ్మల్ని నమ్ముతాము. సీఏ ఉత్తీర్ణత సాధించడం కేవలం ఒక మైలురాయి కాదు, ఇది మీ జీవితానికి మణిహారం లాంటిది. నిద్రపోతున్న వారిని మేల్కొల్పండి, దేశాన్ని మేల్కొల్పండి అన్నది ఐసీఏఐ నినాదం. భారతదేశ ఆర్థికవ్యవస్థకు మీరే గుండెకాయ. సీఏలు పాలనా వ్యవస్థలోకి వస్తే అవినీతిని రూపుమాపడం సులభతరమవుతుంది. మనమంతా కలసి భారతదేశాన్ని, ఆంధ్రప్రదేశ్‌ను ప్రగతిపథం వైపు నడిపిద్దాం. భవిష్యత్తు మీది, లక్ష్యం మాది, ప్రభుత్వం మీతో ఉంటుంది. ఆంధ్రప్రదేశ్ ఆర్థికాభివృద్ధికి అవసరమైన విధానాల రూపకల్పనలో సీఏలు భాగస్వాములు కావాలని మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి, ఐసీఏఐ వైస్ ప్రెసిడెంట్ డి.ప్రసన్నకుమార్, సదరన్ ఇండియా రీజనల్ కౌన్సిల్ (ఎస్ఐఆర్సీ ) వైస్ చైర్మన్ ముప్పాళ్ల సుబ్బారావు, గుంటూరు బ్రాంచి చైర్మన్ ఎన్.రాజశేఖర్, సదరన్ ఇండియా చార్టర్డ్ అకౌంటెంట్స్ స్టూడెంట్స్ అసోసియేషన్ ( ఎస్ఐసీఏఎస్ఏ) గుంటూరు బ్రాంచ్ చైర్మన్ చింతా రఘునందన్, వైస్ చైర్మన్ బి.ఝాన్సీ లక్ష్మి, కార్యదర్శి వనిమిరెడ్డి వి.నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలతో మమేకం కండి - ప్రజావసరాల గుర్తించండి

- అర్హులైన ప్రతి పేదవాడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరాలి
- ఏడాది కాలంలో కూటమి విజయాలు ప్రజలకు వివరించండి
- పేదల సొంతింటి కల సాకారం చేస్తాను
- కూటమి పాలనలో ప్రజలు సంతోషంగా వున్నారు
- టిడిపి సిద్ధాంతాల పట్ల ఆకర్షితులై వస్తున్న వారిని స్వాగతిద్దాం
- ప్రతి కార్యకర్తకు న్యాయం జరుగుతుంది
- కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



**కోవూరు, జూలై 19(ఎల్లో సింగం):**

కనీస మౌలిక వసతులకు నోచుకోని గ్రామాలను అభివృద్ధి చేయడమే తన లక్ష్యమన్నారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి. సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా ఆమె విడవలూరు మండలం దంపూరు, చౌకిచర్ల గ్రామాలలో పర్యటించారు. స్థానిక టిడిపి మరియు కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇల్లిల్లూ తిరిగి కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో సాధించిన అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. స్థానిక సమస్యల గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి. సంక్షేమ పథకాల గురించి ఆమె ప్రజలకు వివరించారు. ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం సందర్భంగా పేదలకు ఇళ్ళు, ఇళ్ల స్థలాలు లేని పరిస్థితిని చూశానని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పేదల సొంతింటి కల సాకారం చేస్తానన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోనికి రాగానే రైతులకు ప్రయోజనం చేకూర్చే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేసిన విషయాన్ని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో అమలు చేసిన పెన్షన్ పెంపు, దీపం 2, మత్స్యకార సేవలో, తల్లికి వందనం తదితర సంక్షేమ పథకాల గురించి ఆమె ప్రజలకు వివరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరుపై ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు.

ఈ నెలలో అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు 20 వేల రూపాయల ఆర్థిక సాయం అందిచడంతో పాటు ఆగస్ట్ 15 వ తేదీ నుంచి మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించబోతున్నట్టు ఆమె వెల్లడించారు. పార్టీ ప్రతిపక్షంలో వున్నపుడు జండా మోసిన కార్యకర్తలను ఆదుకుంటానని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి హామీ యిచ్చారు. కార్యకర్తల కష్ట ఫలితంగానే తాను ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో గెలిచానని, ఏ సమస్య వున్నా తనతో నేరుగా చెప్పాలని ఎవరూ నిరాశ చెందవద్దని కోరారు. కోవూరు ప్రజల ఆదరాభిమానాలే తన బలమన్నారు. కోవూరు నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ఎన్నికల సందర్భంగా చేసిన ప్రతి వాగ్ధానం అమలు చేస్తానని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు ప్రజలకు హామీ యిచ్చారు. గత ప్రభుత్వం కొత్త రోడ్లు వేయకపోగా అక్రమంగా తవ్విన గ్రావెల్ భారీ వాహనాలలో తరలించడం ద్వారా గ్రామీణ ప్రాంతాలలో రోడ్లు ధ్వంసం చేశారన్నారు. భావితరాల బంగారు భవిష్యత్తు కోసం విద్యాశాఖ మంత్రి లోకేష్ గారు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని డొక్కా సీతమ్మ మధ్యాన భోజన పథకం ద్వారా నాణ్యమైన భోజనంతో పాటు సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి పేరిట స్టడీ కిట్స్ అందిస్తున్నారన్నారు. విడవలూరు మండలం దంపూరు, చౌకిచర్ల గ్రామాలలో చేయనున్న అభివృద్ధి కార్యక్రమాల ఆమె ప్రజలకు వివరించారు. గ్రామీణ సమస్యలపై స్థానిక నాయకులు అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని పరిష్కరించాలని ఆమె నాయకులకు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో టిడిడి మండల అధ్యక్షులు ఏటూరి శ్రీహరి రెడ్డి, టిడిపి నాయకులు బెజవాడ వంశీకృష్ణా రెడ్డి, అడపాల శ్రీధర్ రెడ్డి, శ్రీదర్ నాయుడు, పూండ్ల అచ్యుత్ రెడ్డి, మురళి, ఓగు నాగేశ్వర రావు, విజయ రాఘవన్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# నారా లోకేష్ ఆలోచన మహోన్నతం

## టీడీపీ అవనిగడ్డ మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు

## అశ్వారావుపాలెంలో సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమానికి అపూర్వ స్పందన

అవనిగడ్డ: ఎల్లో సింగం న్యూస్

ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికీ "తల్లికి వందనం పథకం" ద్వారా లబ్ది చేకూర్చాలనే నారా లోకేష్ ఆలోచన మహోన్నతమని టీడీపీ అవనిగడ్డ మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు అన్నారు. శనివారం సాయంత్రం అవనిగడ్డ మండలం అశ్వారావుపాలెం గ్రామంలో "సుపరిపాలనకు తొలి అడుగు" కార్యక్రమం చిట్టిబాబు ఆధ్వర్యంలో జరిగింది.

ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పంద్రాజు నాగ వెంకట లంకమ్మ ప్రసాద్ సహకారంతో చిట్టిబాబు నేతృత్వంలో టీడీపీ నాయకులు ఇంటింటికి వెళ్లి సుపరిపాలన కరపత్రాలు అందచేశారు.

ఈ సందర్భంగా చిట్టిబాబు, లంకమ్మ ప్రసాద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పేదలకు ఇచ్చిన మాట ప్రకారం పింఛన్లు ఒకేసారి పెంచి ఇచ్చిందన్నారు. మత్స్యకారులకు ఇచ్చిన మాట ప్రకారం మత్స్యకార భరోసా లబ్దిని రెట్టింపు చేసిందన్నారు. యువతకు ఇచ్చిన మాట ప్రకారం మెగా డీఎస్సీ అమలు చేస్తోందన్నారు. మహిళలకు ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఏటా మూడు సిలిండర్ల గ్యాస్ ఉచితంగా ఇస్తోందన్నారు. తల్లికి వందనం పథకం సమర్ధవంతంగా అమలు చేసిందన్నారు. ఆగష్టు 15 నుంచి ఉచిత బస్ ప్రయాణం అమలులోకి వస్తుందన్నారు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ధాన్యం సొమ్ము 24 గంటల్లో రైతు ఖాతాలకు జమ చేసి రైతు సంక్షేమం పట్ల చిత్తశుద్ధి నిరూపించుకుందన్నారు. కూటమి ప్రభుత్వం రైతుల కోసం క్షేత్ర స్థాయిలో రైతుల అవసరాలు గుర్తించి పని చేసే నీటి సంఘాలను పునరుద్ధరించి రైతుల కోసం సమర్ధవంతమైన యంత్రాంగం ఏర్పాటు చేసిందన్నారు. తద్వారా సమర్ధవంతమైన సాగునీటి, మురుగు నీటి వ్యవస్థ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

గ్రామీణ ప్రగతికి కీలకమైన అంతర్గత రహదారులను సీసీ రోడ్లుగా అభివృద్ధి చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. రాష్ట్ర సుస్థిర అభివృద్ధి లక్ష్య సాధన ద్వారా ప్రజలకు సుస్థిర ఆదాయ మార్గాలు అందించేందుకు కూటమి ప్రభుత్వం పీ-4, విజన్ 2047, నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ కార్యక్రమాలతో ముందుకు సాగుతోందన్నారు.

ఈ సందర్భంగా ముందుగా అవనిగడ్డ మండల అధ్యక్షులు చిట్టిబాబుకు గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. టీడీపీ నాయకులకు గ్రామస్థుల నుంచి అపూర్వ స్వాగతం లభించింది. కార్యక్రమంలో డీసీ వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ్ ప్రసాద్, గ్రామ పార్టీ



అధ్యక్షులు దాసినేని శ్రీనివాసరావు, దాసినేని సాంబశివరావు, కొండవీటి మధు, పుల్లగోరు రాజేంద్రప్రసాద్, కటికల బాలాజీ, రేపల్లె నాగబాబు, విశ్వనాథ్ మురళి, చందన కృష్ణారావు, గుడివాడ శివరావ్, అడపా వెంకటేశ్వరరావు, మాదివాడ రాము, అన్నపరెడ్డి లక్ష్మీనారాయణ, రామదాసు, తుంగల ఆంజనేయులు, బడే సుబ్బారావు, గుగిలం శ్యాం కుమార్, మొగల్ మురాద్ బేగ్, లుక్కా శ్రీనివాసరావు, దేగల రాఘవ, లింగం బాబురావు, బచ్చు మురళి, సనక బాలకృష్ణ, పిరాటి రాంబాబు, వెంకటేశ్వరరావు, నారేపాలెం శ్రీ రామకృష్ణ, గోసాల బాల కోటేశ్వరావు, పసుపులేటి కృష్ణలాల్, ఆది విజయ్, హరినాథ్ బాబు, అడపా నాగరాజు, రేపల్లె రాజేష్, కొక్కిలిగడ్డ లక్ష్మణరావు, సత్యనారాయణ, కమ్మిలి సాయి భార్గవ్, అవనిగడ్డ శివకుమార్ తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# స్వచ్ఛ్ ఆంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ఏపీ ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య

.నందిగామ ఎల్లో సింగం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన 'స్వచ్ఛ్ ఆంధ్ర - స్వర్ణాంధ్ర' కార్యక్రమంలో భాగంగా, ప్లాస్టిక్ రహిత పట్టణ లక్ష్యంతో నిర్వహించిన కార్యక్రమంలో ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి, మున్సిపల్ కమిషనర్ శ్రీ లోవరాజ్, ఇతర అధికారులు మరియు కూటమి నేతలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా, తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి కలిగే నష్టాల గురించి ప్రజలలో అవగాహన కల్పించడం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. "స్వచ్ఛ్ ఆంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమం ద్వారా రాష్ట్రాన్ని పరిశుభ్రంగా, పచ్చగా మరియు ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తోంది. ప్లాస్టిక్ రహిత పట్టణాల ఏర్పాటు కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలి," అని ఆమె పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అధికారులు, స్థానిక నాయకులు మరియు స్వచ్ఛంద సంస్థలు కలిసి ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించేందుకు, ప్రజలలో చైతన్యం తీసుకొచ్చేందుకు నిర్వహించిన శుభ్రతా కార్యక్రమాలు, అవగాహన ర్యాలీలు ఈ కార్యక్రమానికి మరింత




బలాన్ని చేకూర్చాయి. ఈ కార్యక్రమం ద్వారా పట్టణాన్ని ప్లాస్టిక్ రహితంగా, పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు సమిష్టి కృషి జరుగుతోంది.'స్వచ్ఛ్ ఆంధ్ర - స్వర్ణాంధ్ర' కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించబడుతుందని, ప్రతి నెల ఒక నిర్దిష్ట థీమ్‌తో ప్రజలలో అవగాహన కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తంగిరాల సౌమ్య తెలియజేశారు.

# పాలకొండ లో స్వర్ణాంధ్ర-స్వచ్ఛఆంధ్ర

సీతంపేట జూలై 19(ఎల్లో సింగం)

పాలకొండ నగర పంచాయితీ పరిధిలో స్పెషల్ఆఫీసర్ వైకుంఠ రావు, నగర పంచాయతీకమిషనర్ ఎస్ జె వి రతన్ రాజ్ ఆధ్వర్యంలోమూడవ శనివారం స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్రకార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ నిషేధంపైప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. సచివాలయసిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది, మెప్మా సిబ్బంది మరియు ప్రజలుపాల్గొని ప్లాస్టిక్ వినియోగానికి స్వస్థ పలికిపకృతిని కాపాడాలని భవిష్యత్తు,




భావితరాలకుప్లాస్టిక్ రహిత సమాజాన్ని అందించాలనిస్లోగాన్స్ ఇచ్చారు, అందరూ కలిసి ప్లాస్టిక్‌రహిత సమాజం నిర్మించాలని కమీషనర్అందరితో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరంస్పెషల్ ఆఫీసర్ వారు మాట్లాడుతూ .. ప్లాస్టిక్‌నిషేధించడానికి అందరూ ముందుకు రావాలిఅలాగే నారసంచులను ప్లాస్టిక్ బ్యాగ్స్ బదులువాడాలని, సూచించారు. షాపుల్లో ఎవరూకూడా ప్లాస్టిక్ బ్యాగ్స్ ఉపయోగించరాదు అనిఅందరికీ తెలియజేశారు. అనిఅందరికీ తెలియజేశారు. ప్లాస్టిక్‌నిషేధించడానికి అందరూ ముందుకు రావాలిఅలాగే నారసంచులను ప్లాస్టిక్ బ్యాగ్స్ బదులువాడాలని, సూచించారు. షాపుల్లో ఎవరూకూడా ప్లాస్టిక్ బ్యాగ్స్ ఉపయోగించరాదు అనిఅందరికీ తెలియజేశారు. కమిషనర్మాట్లాడుతూ టీ షాపుల్లో వినియోగిస్తున్న పేపర్‌గ్లాసుల్లో వేడి టీ పోయడం వలన అందులోఉన్న లేయర్ కరిగి క్యాన్సర్ వచ్చే అవకాశాలుఉన్నందున వాటిని కూడా నిషేదించాలన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ పల్లా ప్రతాప్మునిసిపల్ సిబ్బంది మెప్మా సిబ్బందిపాల్గొన్నారు.

# డాక్టర్ మనోజని వరించిన నంది అవార్డు

ముదినేపల్లిఎల్లో సింగం న్యూస్ ప్రతినిధి




డాక్టర్ మనోజని వరించిన నంది అవార్డు ముదినేపల్లిలో పేదలకు తనవంతు నిత్యావసర వస్తువులు, ఆర్థిక సహాయం చేస్తూ తన కుమార్తె వైష్ణవికి చిన్నతనంనుడే ప్రజాసేవ చేయటానికి తనవంతు కృషి చేసి న మహోన్నత ఉత్తమ తండ్రిగా, వైద్య విద్యని చెప్పిస్తూ, వైష్ణవి చేస్తున్న సేవకి మెచ్చి ఏ.పీ.సీ.ఏం.చంద్రబాబు నాయుడు అమరావతి బ్రాండ్ అంబాసిడర్ గా 2వ సారి ప్రకటించటం చిన్నవయసులోనే రాష్ట్ర అంబాసిడర్ గా వైష్ణవికి చంద్రన్న అందించటం డాక్టర్ మనోజ్ నీతి,నిజాయితీ, క్రమశిక్షణతో,మంచినడవడికతో మనోజ్ పేద ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రాణాలు పోస్తూ అపద్బాదవుడై భాదిత ప్రజలకు బాసటగా నిలుస్తూన్న మన ముదినేపల్లి అజాత శత్రువు,మకుటం లేని మహారాజు డాక్టర్ అంబుల మనోజ్ కి నంది అవార్డు ఆందిస్తూన్న విషయం తెలిసి ముదినేపల్లి మండల ప్రజలు శుభాకాంక్షలు తెలియచేస్తున్నారు

# నందిగామ మార్కెట్ యార్డ్ చైర్మన్ పిట్టల శ్రీదేవి ఏపీ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య శుభాకాంక్షలు

నందిగామ :. ఎల్లో సింగం



శనివారం నాడు నంది గామ పట్టణం కాకాని నగర్ నందు నంది గామ మార్కెట్ యార్డ్ చైర్మన్ గా నూతనముగా నియమితులైన శ్రీమతి పిట్టల శ్రీదేవి గారు ఏపీ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య గారిని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది.ఈ సందర్భంగా ఏపీ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య గారు పిట్టల శ్రీదేవి గారిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

# దేశంలోనే ఉన్నతంగా ఉండేలా కేడీసీసీ బ్యాంకును తీర్చిదిద్దాలి

# ఎంపీ కేశినేని శివనాథ్

**- గుజరాత్‌ను ఆదర్శంగా తీసుకుని సహాకార రంగాన్ని బలోపేతం చేసుకుంటూ ముందుకు సాగాలి**

**- గుణదల ప్రాధమిక వ్యవసాయ సహాకార పరపతి సంఘం నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవంలో**

**-ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామమోహన్**

విజయవాడ, జూలై 19/(ఎల్లో సింగం)

కృష్ణాజిల్లా కో%-%ఆపరేటివ్ బ్యాంక్(కేడీసీసీ)ను దేశంలోనే ఉన్నతంగా ఉండేలా తీర్చిదిద్దాలని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు.

శనివారం ఉదయం తూర్పు నియోజకవర్గ పరిధిలోని 3వ డివిజన్‌లోని గుణదల పాత పంచాయితీ ఆఫీసులో ది గుణదల ప్రాధమిక వ్యవసాయ సహాకార పరపతి సంఘం పాలక వర్గ ప్రమాణ స్వీకారోత్సవం జరిగింది. విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్, జోనల్ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్సీ మంతెన సత్యనారాయణ రాజు, జనసేన ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు సామినేని ఉదయభాను, టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి బొప్పన భవకుమార్, జనసేన పార్టీ తూర్పు నియోజకవర్గ ఇన్ చార్జ్ అమిశెట్టి వాసు పాల్గొన్నారు. ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ సమక్షంలో చైర్మన్ గా యలమంచిలి రాజేంద్రప్రసాద్ (పండు, ) డైరెక్టర్లు గా రాజులపాటి సూర్యనారాయణ, గుత్తి కొండ కృష్ణమోహన్ ప్రమాణం స్వీకారం చేసి. .పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడతూ ఆంధ్ర ప్రదేశ్‌లో కేడీసీసీ బ్యాంకు ముందుండే విధంగా కృషి చేయాలన్నారు. సహాకార సంఘాల నిర్వహణలో గుజరాత్ రాష్ట్రం ముందంజలో ఉందని, ఆ రాష్ట్రాన్ని ఆదర్శంగా తీసుకుని ఆంధ్రప్రదేశ్ కూడా ముందంజలో ఉండేలా చూడాలని అన్నారు. విజయవాడ నగరంలో ఉన్న ఏకైక సోసైటీ కేడీసీసీ బ్యాంకుఅని, ఆ బ్యాంకునకు అనుబంధంగా ఉన్న సంస్థ ది గుణదల ప్రాధమిక వ్యవసాయ సహాకార పరపతి సంఘం అని చెప్పారు. రూ.11 వేల కోట్ల టర్నోవర్‌తో అత్యధిక లాభాలు గడిస్తున్న బ్యాంక్ కేడీసీసీ బ్యాంక్ అని, ఈ కేడీసీసీ బ్యాంకులను మరింతగా అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే కాకుండా దేశంలోనే మంచి పేరు తెచ్చుకునేలా చేయాలని అన్నారు.ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా ఈ సహాకార పరపతి సంఘాన్ని ముందుకు తీసుకువెళుతున్న పాలక వర్గాన్ని అభినందించారు. గుణదల ప్రాధమిక వ్యవసాయ సహాకార సంఘం ఛైర్‌పర్సన్‌గా యలమంచిలి రాజేంద్రప్రసాద్, డైరెక్టర్లుగా గుత్తికొండ కృష్ణమోహన్, రాజులపాటి సూర్యనారాయణ ఎన్నిక కావడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ సంఘాన్ని మరింతగా ముందుకు తీసుకువెళ్ళేందుకు సంఘంలోని సభ్యులు సహకారాన్ని అందించాలన్నారు.జనసేన పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు సామినేని ఉదయభాను మాట్లాడుతూ వ్యవసాయ పరపతి సంఘం తరపున రైతులతో



పాటుగా రైతులు కాని వారికి చిరు వ్యాపారాలు నిర్వహించుకోడానికి రుణాలు ఇస్తున్న సంఘం సభ్యులను అభినందించారు. వ్యవసాయేతర రుణాలను మరింత ఎక్కువ మందికి ఇస్తూ వ్యాపారులు అభివృద్ధి చెందడానికి సహకారించాలన్నారు. కృష్ణాజిల్లా సహాకార సంఘానికి రాష్ట్రంలో మంచి పేరు ఉందన్నారు.జోన్ ఛైర్మన్, మాజీ ఎమ్మెల్సీ మంతెన సత్యనారాయణ రాజు మాట్లాడుతూ రాష్ట్రంలోనే కాకుండా దేశంలోనే ఉన్నత స్థాయి సహాకార బ్యాంకుగా తీర్చిదిద్దాలన్నారు.ఈ కార్యక్రమం లో గన్నె నారాయణ ప్రసాద్, చెన్నుపాటి గాంధీ, గద్దె క్రాంతి కుమార్, దేవినేని అపర్ణ, ముమ్మనేని ప్రసాద్, చెన్నుపాటి ఉషారాణి, జాస్తి సాంబశివ రావు, గుతికొండ కృష్ణ మోహన్, గుత్తికొండ మోహన్ రావు, బండి కోమలి మరియు గుణదల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలోని అధికారులు, ఖాతాదారులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో 3వ డివిజన్ పార్టీ అధ్యక్షుడు తాడి బాబురావు, రాష్ట్ర కార్యదర్శి చెన్నుపాటి గాంధీ, జోనల్ ఇంచార్జ్ ఎం.ఎస్.ఎన్. రాజు, గన్నె నారాయణ ప్రసాద్, కార్పొరేటర్లు ముమ్మనేని ప్రసాద్, జాస్తి సాంబశివరావు, దేవినేని అపర్ణ, చెన్నుపాటి ఉషారాణి, క్లస్టర్ ఇంచార్జ్ దొమకొండ రవి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు సొంగా సంజయ్ వర్మ, టిడిపి నాయకులు యెర్నేని వేదవ్యాస్, కోడూరు ఆంజనేయ వాసు, ఫైజాన్, జి.మోహన్ రావు, పి.కృష్ణబాబు, జి.అజయ్ బాబు, జి.రాజశేఖర్,

## గోవా గవర్నర్గా నియమితులైన పూసపాటి అశోక్ గజపతి రాజును మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే కోళ్ల



శృంగవరపుకోట ఎల్లో సింగం ప్రతినిధి జూలై 19:-

శృంగవరపుకోట నియోజకవర్గ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి శనివారం విజయనగరం జిల్లా కేంద్రంలో మాజీ కేంద్రమంత్రి పోస్పాటి అశోక్ గజపతిరాజు గోవా గవర్నర్గా నియమితులైన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హెూం మరియు విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత, జిల్లా మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యే అతిధి గజపతి రాజుతో మరియాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోళ్ల మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 1983లో పార్టీ స్థాపించిన నాటి నుండి పార్టీ ఉడుకు ఒడుదుడుకులను పసుపు కండువా జబ్బన వేసుకుని విజయనగరం జిల్లాలో బరువు బాధ్యతలు మోస్తూ వచ్చిన పూసపాటి అశోక్ గజపతిరాజు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తోపాటు కేంద్ర మంత్రిగాను పనిచేసి మచ్చలేని మనిషిగా విజయనగరం జిల్లాలో బరువు బాధ్యతలు మోస్తూ వచ్చిన పూసపాటి అశోక్ గజపతిరాజు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తోపాటు కేంద్ర మంత్రిగాను పనిచేసి మచ్చలేని మనిషిగా తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని అతని సేవలను గుర్తించి తెలుగుదేశం పార్టీతో పాటు కేంద్ర ప్రభుత్వం గోవా రాష్ట్ర గవర్నర్గా ఎంపిక చేయటం విజయనగరం జిల్లా వాసలం అందరం గర్వించదగ్గ విషయమని అన్నారు

## కుసూరు గ్రామం వెలసిన శ్రీ బాలసుబ్రమణ్యం ఆడి కృతిక బ్రహ్మోత్సవం ప్రతి ఒక్కరూ ఆహ్వానితులే

కుప్పం: జూలై 19/(ఎల్లో సింగం)

కుప్పం మండలం కూసూరు గ్రామ సమీపన అహల్నాదకర వాతావరణంలో రెండు కొండల మధ్య బాలసుబ్రమణ్యం స్వామి ఆలయం వెలసినది అభివృద్ధి మాత్రం అంతంత మాత్రమే ఉంది కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఈ ఆలయం మా పూర్వీకుల కాలంలో వెలసింది ఇక్కడ గృహలో శివలింగం వెలసి ఉంది ఆ గృహ పై ఈశ్వరుని విగ్రహం నిర్మించాం ఈ ఆలయం కోసం పూర్వీకులు కోనేరు నిర్మించారు ఆలయంలో భక్తాదులు కోరుకున్న కోరికలు కొంగుబంగారంలో మారుతున్నందునభక్తులకు ఈ దేవాలయంపై విశేషం నమ్మకం ఏర్పడడంతో చుట్టుపక్కల గ్రామస్తులు మరియు తమిళనాడు కర్ణాటక నుండి కూడా ప్రత్యేకించి ఇక్కడ చేరుకుంటారు ఇక్కడ ఆడి కీర్తికి విశేషంగా పూజలు జరిపించడం ఆనాటి నుండి ఆనవాయుతి ఆడి కీర్తి కి సందర్భంగా సుమారు 50 వేల మంది జనాభా ఇక్కడ చేరుకోవడం జరుగుతుంది వారికి తీర్థ ప్రసాదాలు అన్నదాన వితరణ కూడా సౌకర్యం



చేస్తున్నాం ఇలాంటి ఆలయాన్ని దర్శించి దేవుని కృపకు పాత్రులు అవ్వాలని కోరుకుంటున్నాం భక్తాదులు ఇచ్చిన చందాల ద్వారా ఇంతవరకు అభివృద్ధి చేశాం ఇక్కడ యోగకు అనువైన ప్రదేశం మనశ్శాంతికి నిలువెత్తు నిదర్శనంగా ఉన్నది ఇలాంటి ప్రదేశాన్ని ప్రభుత్వం దృష్టిసారించి అభివృద్ధి చేయాలని కోరుకుంటున్నారుఈ కార్యక్రలు జరుపువారు ఆలయ కమిటీ చైర్మన్ నాగవేలు, కమిటీ మెంబర్లు మనీ ,ఆర్ముగం, కనకరాజు, సుందర్ ,గిరి ,సర్వనా

## పంచాయతీ పారిశుద్ధ్య కార్మికుల పదవి విరమణ సాల్వా కప్పి సత్కరించిన అధికారులు సర్పంచ్

శృంగవరపుకోట ఎల్లో సింగం ప్రతినిధి జూలై 19 :-

శృంగవరపుకోట నియోజకవర్గం కొత్తవలస మండలం కొత్తవలస మేజర్ గ్రామపంచాయతీలో గత 40 ఏళ్లుగా ఒప్పంద పారిశుద్ధ్య కార్మికులుగా విధులు నిర్వహిస్తున్న మచ్చ పెద్ద దేముడు, సోములు అనే పారిశుద్ధ్య కార్మికులు నేడు పదవి విరమణ చేశారు వారిని కొత్తవలస మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మచ్చ ఎర్రయ్య రామస్వామి, మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి రమణయ్య, సాల్వా కప్పి సన్మానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 40 ఏళ్లుగా కొత్తవలస మేజర్ గ్రామపంచాయతీలో పారిశుద్ధ్య కార్మికుల విధులు నిర్వహించడమే కాకుండా విధి నిర్వహణ సమయంలో ఎటువంటి అలసత్వం లేకుండా అధికారులు చెప్పిన పని తన సొంత పనిలా భావించి ఇన్నేళ్లు పనిచేసే నేడు పదవీ విరమణ చేయడం అటువంటి వారిని సత్కరించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డి శ్రీదేవి



పంచాయతీ కార్యదర్శి సైలజ సానిటరీ సూపర్వైజర్ ప్రసాద్ మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది పరిస్థితి కార్మికులు పాల్గొన్నారు

# కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలి

**విజయవాడ, ఎల్లో సింగం ప్రతినిధి జూలై 19 :-**
కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించడానికి కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడా మంత్రిత్వ శాఖ మేరా యువభారత్ (మై భారత్) ఆధ్వర్యంలో శనివారం భవానిపురం ఎన్డీఏ కార్యాలయంలో అవగాహన సదస్సు వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మై భారత్ ఎన్టీఆర్ జిల్లా యువ అధికారి సుంకర రాము, విజయవాడ ఆకాశవాణి రీజనల్ న్యూస్ యూనిట్ హెడ్ హెన్రీ రాజ్, పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్,ఏపీ స్కిల్స్ డెవలప్మెంట్ మేనేజర్ ఎస్ శ్రీనివాసరావు, దూరదర్శన్ ఎడిటర్ పురుషోత్తం రెడ్డి, భవానిపురం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ సత్యనారాయణ, భవానిపురం యూనియన్ బ్యాంక్ మేనేజర్ సుజన ముఖ్య అతిథులుగా పాల్గొని కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై ప్రజలకి అవగాహన కల్పించారు

**పథకాల పట్ల యువత అవగాహన కలిగి ఉండాలి**

ఎన్టీఆర్ జిల్లా యువ అధికారి సుంకర రాము

కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాల పట్ల అందరికీ అవగాహన ఉండాలని ముఖ్యంగా యువత క్షేత్రస్థాయిలో తీసుకెళ్లి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. దేశంలోని పేద,మధ్యతరగతి వర్గాల ప్రజలు అభివృద్ధి చెందాలనె లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రారంభించి అవగాహన కల్పిస్తుందన్నారు. ప్రధాని మోడీ సంకల్పం, కృషి ద్వారా 140కి పైగా పథకాలను విజయవంతంగా అందిస్తున్నారని ప్రతి ఒక్కరూ ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

**మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్**

ఆకాశవాణి రీజనల్ న్యూస్ యూనిట్ హెడ్ హెన్రీ రాజ్2029 నాటికి మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించేలా ప్రధాని మోడీ అనేక పథకాలకు శ్రీకారం చుట్టారని ఆకాశవాణి రీజనల్ న్యూస్ యూనిట్ హెడ్ హెన్రీ రాజ్ అన్నారు. భారత్‌ను ప్రపంచంలో నెంబర్ వన్‌గా నిలపాలన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంకల్పం ఒక్కొక్కటిగా నెరవేరుతోందని మేడిన్ ఇండియా పథకంలో భాగంగా అన్ని రంగాలు అభివృద్ధిపథంలో దూసుకుపోతున్నాయన్నారు. ఈ క్రమంలోనే చేతివృత్తుల వారికి ఆర్థిక సహాయం అందించడమే లక్ష్యంగా ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకాన్ని ప్రవేశపెట్టారని తెలిపారు. హస్తకళాకారుల సంప్రదాయ నైపుణ్యాల సాధనను ప్రోత్సహించడంలో, బలోపేతం చేయడంలో నైపుణ్య శిక్షణ, లబ్దిదారునికి ఆర్థికస్వాలంభన సాధించేలా ఈ పథకాన్ని రూపొందించారన్నారు. కమ్మరి, కుమ్మరి, వడ్రంగి, స్వర్ణకారులు తదితర చేతివృత్తుల వారు మరుగున పడకుండా సంప్రదాయాన్ని కొనసాగిస్తూ భవిష్యత్ తరాలకు పదిలంగా అందించడానికి ప్రధాని మోడీ ప్రారంభించిన విశ్వకర్మ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

**ఆర్థికంగా బలోపేతం చేయాలి దూరదర్శన్ ఎడిటర్ పురుషోత్తమ రెడ్డి**

దేశ భవిష్యత్తు యువత చేతిలో ఉందని యువత




బాధ్యతగా తీసుకొని ప్రతి ఒక్క పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు.. 145 కోట్ల జనాభాలో 40 శాతం యువత నైపుణ్యాలను పెంపొందించుకొని సవాళ్లను అధిగమించాలన్నారు పట్టణాలతోపాటు, గ్రామీణ ప్రాంతంలో కూడా పథకాల గురించి అవగాహన కల్పించి ప్రతి ఒక్కరిని ఆర్థికంగా బలోపేతం చేయాలన్నారు.

**యువత పారిశ్రామికవేత్తలుగా రాణించాలి**

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ సత్యనారాయణనేటి ఆధునిక యువత ఉద్యోగ కల్పన ధ్యేయంగా పరుగులు పెడుతూ సమయాన్ని వృధా చేస్తున్నారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని పారిశ్రామిక వేత్తలుగా రాణించాలన్నారు. ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రామ్ ( పీ ఎం ఈ జీ పీ) కేంద్ర ప్రభుత్వానికి చెందిన ఈ స్కీమ్ ద్వారా లబ్దిదారులు సబ్సిడీని పొందవచ్చు అన్నారు. స్వయం ఉపాధి రంగాలకు, కుటీర చిన్న మధ్య తరహా పరిశ్రమల వాళ్ళు ఎంటర్ప్రెన్యూర్ లుగా ఎదిగే వాళ్ళు ముద్ర లోన్స్, మరియు ( పీ ఎం ఈ జీ పీ) పథకాల ద్వారా ఆర్థిక సాయం పొంది పారిశ్రామికవేత్తలుగా రాణించాలన్నారు.ఈ కార్యక్రమానంతరం ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ వర్క్ షాప్ లో పాల్గొన్న అతిథులను సన్మానించి మేమోంటోలను అందజేశారు. వర్క్ షాప్ లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పార్టిసిపేషన్ సర్టిఫికెట్లను ప్రదానం చేశారు.. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నేతలు, స్థానిక ప్రజలు, పలు కళాశాల విద్యార్థులు , సుజనా ఫౌండేషన్ సిబ్బంది ,సుజనా మిత్ర కోఆర్డినేటర్లు, ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది రియాజ్ సుల్తానా, చింతా సృజన్ ( బాబీ) మంతెన తరుణ్ , కసుకుర్తి రాజేష్,మోహన లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

# సింగిల్ యూస్ ప్లాస్టిక్ ని నిషేధించాలి

## విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం

**విజయవాడ, ఎల్లో సింగం ప్రతినిధి జూలై 19 :-**
సింగిల్ యూస్ ప్లాస్టిక్ ని కచ్చితంగా నిషేధించాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ ఎం అన్నారు. శనివారం ఉదయం సత్యనారాయణపురంలో గల జోనల్ కార్యాలయంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంను నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షన్ లో 4,589 నగరాలు పాల్గొంటే దానిలో మిలియన్ ప్లస్ నగరాల జాబితాలో విజయవాడకు స్వచ్ఛత సూపర్ లీగ్ సిటీగా ఎంపికవడానికి చాలా సంతోషంగా ఉందని, విజయవాడ నగరానికి గార్బేజి ఫ్రీ సిటీలో 7 స్టార్ అవార్డు రావడం విజయవాడ నగర ప్రజలు ప్రజలు, ప్రతినిధులు అధికారులు ప్రతి ఒక్కరు కూడా కృషితో ఇది వచ్చిందని, 120 మైక్రాల కన్నా తక్కువ పరిమాణం గల సింగిల్ యూస్డ్ ప్లాస్టిక్ ని షేధిద్దామని, మొదటిగా ప్రభుత్వ కార్యాలయాలు నుండి మొదలుపెట్టి స్కూల్స్, కాలేజీలు, అన్నిట్లోనూ ప్రజల సహకారంతో విధిగా ప్లాస్టిక్ బ్యాన్ నిర్వహించాలని, వ్యాపార సంస్థలు కూడా సహకరించాలని, దాని వలన వచ్చే అనర్థాలు కూడా తెలిపారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకంతో లంగ్స్ మరియు లివర్ సంబంధిత వ్యాధులు ప్రబలతాయని, జలచరాలకు మరియు భుజలాలకు ఇబ్బంది కలుగుతుందని ఒక ప్లాస్టిక్ కవర్ అంతం అవడానికి సుమారు 400 సంవత్సరాలు కాలం పడుతుందని వాటి బదులు క్లాత్ బ్యాగ్స్ జ్యూట్ బ్యాగ్స్ దానికి ప్రత్యామ్నాయమైన బయో డీగ్రేడబుల్ మెటీరియల్స్ వాడాలని ఇకనుండి నగరంలో సింగిల్ యూస్డ్ ప్లాస్టిక్ బ్యాన్ కఠినంగా అమలు చేయాలని అవగాహన కార్యక్రమాలు పలుమార్లు తెలియజేశామని అన్నారు. శు




క్రవారం సీజ్ చేసిన సుమారు 1170 కేజీల నిషేధిత ప్లాస్టిక్ను ప్రదర్శించారు. ప్రభుత్వ ఉత్తర్వులు ప్రకారం విధిగా జరిమానాలు కూడా విధించారని తెలియపరిచారు. ప్రతి ఒక్కరు సహకరించాలని మీడియా కూడా ఈ విషయమై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కౌంటర్ లో ప్లాస్టిక్ ఇచ్చిన వారికి గుడ్డ సంచులను కమిషనర్ అందజేశారు. తదుపరి పాఠశాల విద్యార్థినీ విద్యార్థులతో కాలుష్యాన్ని తగ్గించే విధంగా మొక్కలను నాటించి, ప్రజలకు సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం మరియు హానికర ప్లాస్టిక్ అంతం పై అవగాహన కల్పించేందుకు ర్యాలీ లో పాల్గొన్నారు.

# అశోక్ గజపతి రాజు మర్యాద పూర్వక కలిసిన పిఠాపురం వర్మ



**విజయనగరం :జులై 19::ఎల్లో సింగం న్యూస్**
గోవా నూతన గవర్నర్ గా నియమితులైన శ్రీ పూసపాటి అశోక్ గజపతి రాజు నాలుగు దశాబ్దాలకు పైగా సుమారు 43 సంవత్సరాల నుంచి టిడిపి పార్టీలో అమితమైన, విశిష్ట సేవలు అందించి, ఎమ్మెల్యేగా, మంత్రిగా, ఎంపీగా, కేంద్ర మంత్రిగా ఇలా ఎన్నో పదవులను అలంకరించి నిజాయితీగా, అంకితభావంతో, నిబద్ధతతో ప్రజా శ్రేయస్సుకై, టీడీపీ పార్టీ బలోపేతానికై నాలుగు దశాబ్దాలు పైగా నిర్విరామ కృషీవలుడై ఉత్తరాంధ్ర నాయకత్వాన్ని బలపరిచి ఎంతోమంది నాయకులను వారి చేతుల మీదుగా చట్టసభల్లోకి పంపించి, గోవా నూతన గవర్నర్ గా రాజ్యాంగ పదవికి నియమితులైనందున టిడిపి పార్టీకి గౌరవప్రదనమైన రాజీనామా ఇచ్చిన శ్రీ పూసపాటి అశోక్ గజపతిరాజు గారికి ఈరోజు విజయనగరం పిఠాపురం %బూబీ% వర్మ గౌరవార్థం వారికి దుస్సాల్వాతో సత్కరించి వారి ఆశీర్వాదం తీసుకున్నారు.

# ప్లాస్టిక్ నిసేదంపై పొరపాటు పట్టిన అధికారులు

**శృంగవరపుకోట ఎల్లో సింగం ప్రతినిధి జూలై 19 :-**
శృంగవరపుకోట నియోజకవర్గం కొత్తవలస మండలం కొత్తవలస మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణములో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం సర్పంచ్ మచ్చ ఎర్రయ్య రామస్వామి,ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి రమణయ్య,పంచాయితీ పరిసర ప్రాంతాలలో గల వ్యాపార సముదాయాల వద్ద సర్పంచ్ రామస్వామి , ఈవోపీఆర్డి శ్రీదేవి, పంచాయతీ కార్యదర్శి సైలజ, సానిటరీ సూపర్వైజర్ ప్రసాద్,తొ కలిసి ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కల్పించారు ఈ సందర్భంగా సర్పంచ్ మచ్చ ఎర్రయ్య రామస్వామి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ఎంతగానో కృషి చేస్తుందని ప్రజలు కూడా ప్లాస్టిక్ వాడకాన్ని నిషేదించి అధికారులు ప్రజా ప్రతినిధులకు సహకరించాలని ప్రతి షాపు వద్ద తడి పొడి చెత్త బుట్టలో ఏర్పాటు చేయాలని తెలియజేశారు ఎంపీడీవో రమణయ్య మాట్లాడుతూ కొత్త వలస మేజర్ గ్రామ పంచాయతీని స్వచ్ఛ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దేందుకు అధికారులు తీసుకుంటున్న చర్యలకు ప్రజలు సహకారం కూడా చాలా అవసరం అని దీనిని ప్రతి ఒక్క షాపు యాజమాని వ్యర్థాలను రోడ్లపై పడేయకుండా పంచాయతీ వాహనం వచ్చేటప్పుడు పారిశుద్ధ్య సిబ్బందికి అందించాలని



తెలిపారు ఇప్పటికీ చాలామంది తడి పొడి చెత్త బుట్టలు ఏర్పాటు చేయలేదని అనునె రోజుల్లో ఈ సమస్యను అధిగమించాలంటే ప్రతి ఒక్కరు తడి పొడి చెత్త పట్ల ఏర్పాటు చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మేజర్ గ్రామపంచాయతీ సిబ్బందితోపాటు పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు

# చేనేతలతో సమావేశం

## నిర్వహించిన చీరాల శాసనసభ్యులు శ్రీ మద్దులూరి మాలకొండయ్య



**చీరాల ఎల్లో సింగం,జులై 19**
ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ నిన్న కలెక్టర్ గారిని కలసి చేనేత కుప్పడం చీర మార్కెట్ విషయం మీద ఒక ప్రణాళిక తయారు చేస్తున్నామని అన్నారు. అలాగే ఆగస్ట్ 7 చేనేత దినోత్సవం చీరాల నియోజకవర్గం లో ఘనంగా నిర్వహించాలని అన్నారు, పలు సమస్యలు ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకొని రాగా సానుకూలంగా స్పందించి త్వరలో పరిష్కారిస్తానాని హమి ఇవ్వడం జరిగింది.

# ఇక్కడ రౌడీలకు, గూండాలకు, కబ్జాకోరులకు తావులేదు

**- సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి**

**- 22వ డివిజన్ బుడ్డప్పనగర్ లో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం**

**- పెద్ద కొడుకులా చంద్రబాబు ఆదుకుంటున్నారన్న ఎమ్మెల్యే దగ్గుపాటి**





అనంతపురంఎల్లో సింగం న్యూస్

గత ఐదేళ్లలో రౌడీల రాజ్యం, కబ్జాలతో పాలన సాగితే ఇప్పుడు రాష్ట్రం ప్రశాంతంగా ఉందని ప్రజలు చెబుతున్నారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. 22వ డివిజన్ బుడ్డప్ప నగర్ లో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ఇంటింటికి వెళుతూ ఏడాది కాలంలో ప్రభుత్వం అందించిన సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. నగరంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్ర మాలపై ప్రజల స్పందనను కూడా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజల్లో హర్షం వ్యక్తమవు తోందన్నారు. ముఖ్యంగా తల్లికి వందనం ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ పాఠశాల ప్రారంభం రోజే డబ్బులు జమ అయిందన్నారు. దీనిపట్ల మహిళలు సంతోషంగా ఉన్నారన్నారు. పింఛన్లు తీసుకునే వృద్ధులు తమకు పెద్ద కొడుకులా చంద్రబాబు ఆదుకుంటున్నారని చెబుతున్నారన్నారు. తొలి 5 సంతకాలతోనే కీలక హామీలను నెరవేర్చమన్నారు. గతంలో రాష్ట్రం రావణ కాష్టంలా ఉండేదని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడే వారన్నారు. చాలా చోట్ల రౌడీల రాజ్యం, గుండాల రాజ్యం నడిచిందన్నారు. కానీ చంద్రబాబు పాలనలో రౌడీలు గుండాలకు తావు లేదన్నారు. ప్రస్తుతం రాష్ట్రం ప్రశాంతంగా ఉందని అందుకే ఇప్పటికే 9.5 లక్షల కోట్ల పెట్టుబడులు, 8.50 లక్షల ఉద్యోగాలు వచ్చాయన్నారు. అనంతపురం జిల్లాను ఆటోమొబైల్ హబ్ గా మార్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారని.. జిల్లాకు కూడా పెద్ద ఎత్తున పరిశ్రమలు వస్తున్నాయన్నారు. డంపింగ్ యార్డ్ లో చెత్త తరలించే ప్రక్రియ నిన్ననే మొదలైందన్నారు. మొత్తం లక్షా 70 వేల టన్నుల చెత్తను అక్టోబర్ రెండు నాటికి క్లియర్ చేస్తామన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పై కూడా సాధ్యాసాధ్యాలు పరిశీలిస్తామని మంత్రి నారాయణ హామీ ఇచ్చినట్లు చెప్పారు. గతంలో ఎప్పుడు లేని విధంగా నగరంలో రోడ్లు డ్రైనేజీల నిర్మాణం జరుగుతున్నాయన్నారు. అనంతపురం నగరాన్ని ప్రథమ స్థానంలో నిలపడమే తమ లక్ష్యం అని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో 22వ డివిజన్ నాయకులు పుల్లన్న, జైబున్నీ, ఆనంద్, దస్తగిరి, లింగమయ్య, మల్లికార్జున, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సింగవరం రవి, పలు కార్పొరేషన్ డైరెక్టర్లు పి ఎల్ ఎన్ మూర్తి, పరమేశ్వర్, కడియాల కొండన్న, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, తెలుగుయువత జిల్లా ఉపాధ్యక్షుడు తొండపునాటి రమేష్, టిఎన్టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుర్రం నాగభూషణం, బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దళవాయి వెంకటనారాయణ, తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, టిడిపి బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దలవాయి వెంకటనారాయణ, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ కృష్ణకుమార్, మాజీ కార్పొరేటర్ బల్లా పల్లవి పల్లవి, పావురాల శేఖర్, టిఎన్టియూసీ నగర అధ్యక్షుడు పూల భాష,టిఎన్టియూసీ నగర అధ్యక్షుడు పూల భాష, వాల్మీకి సాధికార సమితి రాష్ట్ర నాయకుడు మనిరవి, టిడిపి నాయకులు నెట్టెం బాలకృష్ణ, చౌడయ్య, కట్టుబడి బాబాజీ, ఈడీగ నాగభూషణం, దాడి మల్లికార్జున, సికిందర్, డిష్ ప్రకాష్, ముస్తాక్, దాదా ఖలందర్, రూపనగుడి రవి రాయల్, సుంకన్న, గంగవరం అంజి, సంగా పవన్, శ్రీనివాస్ గౌడ్, జయరాం నాయక్ టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సంక్లిష్ట గుండె సమస్యలకు నూతన పరిష్కారం కనుగొన్న కె.ఎల్.యు పరిశోధనా విద్యార్థిని శ్రేయ

గుంటూరు, జూలై 19:

కె.ఎల్ డీమ్డ్ యూనివర్శిటీలోని ఫార్మసీ కళాశాలలో పరిశోధన విద్యార్థిని శ్రేయ కొసనం గుండె సంబంధిత సమస్యలకు మొక్కల ఆధారిత చికిత్సలతో నూతన పరిష్కారాలను కనుగొన్నట్లు కెఎల్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చక్రవర్తి శనివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. డాక్టర్ రాజేశ్వరి పసుపుల మార్గదర్శకత్వంలో గుండె సంబంధిత వ్యాధులపై పరిశోధన చేసిన శ్రేయ కొసనం గుండెకు ఏర్పడే పలు రకాల సమస్యలకు సాంప్రదాయ మొక్కల నుండి పలు రకాల ఔషధాలు తయారు చేయవచ్చుననే పరిశోధనా పత్రాన్ని సమర్పించినట్లు ఆయన తెలిపారు. అందుకు గాను శ్రేయ కొసనం కెఎల్ ఫార్మసీ కళాశాల నుండి పిహెచ్‌డి డిగ్రీని అందుకున్నట్లు తెలిపారు. ఆమె చేసిన పరిశోధనను మెడికల్ పరిభాషలో 'ఇన్వెస్టిగేషన్స్ ఆన్ మిథైల్ గ్లైకోసైడ్ అండ్ సిన్నమోయిల్ డెరివేటివ్ ఫ్రమ్ అగనోస్మా డైకోటోమా ఎగైనెస్ట్ మయోకార్డియల్ ఇస్కీమియా - రిపెర్ఫ్యూజన్ ఇంజురీ, ఇంటిగ్రేటింగ్ కంప్యూటేషనల్ టెక్నిక్స్ విత్ సెల్ లైన్ వాలిడేషన్ యూజింగ్ హెచ్9సి2 కార్డియో మయోసైట్స్' అని పేర్కొంటారన్నారు. తన థీసిస్‌కు గాను కె.ఎల్.యు ఫార్మసీ కళాశాల వారు శ్రేయ కొసనంకు పిహెచ్‌డి ప్రదానం చేసినట్లు తెలిపారు. సాంప్రదాయ ఔషధ మొక్కల నుండి నెట్‌వర్క్ ఫార్మకాలజీ ద్వారా బహుళ-లక్ష్య చికిత్సా వ్యూహాలను అభివృద్ధి చేయడంపై ఆమె పరిశోధన దృష్టి సారించినట్లు తెలిపారు. హెచ్9సి2 సెల్ నమూనాలలో ప్రయోగాత్మక ధ్రువీకరణతో గణన అంచనాను కలపడం ద్వారా, ఆమె పని అనువాద, బహుళ విభాగ విధానాన్ని ప్రతిబింబిస్తుందన్నారు. ఈ సమగ్ర అధ్యయనం సాంప్రదాయ వైద్యం, ఆధునిక ఔషధ శాస్త్రాన్ని వారధిగా చేసుకుని, సంక్లిష్ట గుండె పరిస్థితులను లక్ష్యంగా చేసుకుని మొక్కల ఆధారిత చికిత్సలకు నూతన దిశలను అందిస్తుందన్నారు. ఈ సందర్భంగా ఆమెను కెఎల్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చక్రవర్తి, డైరెక్టర్ డాక్టర్ బుచ్చి నాయుడు, ఆర్ ప్యాక్ చైర్మన్ డాక్టర్ నరేంద్ర అభినందించారు.



గుంటూరుకు చెందిన మాజీ శాసనసభ్యులు, ప్రభుత్వ మాజీ విప్ లింగంశెట్టి ఈశ్వరరావు మనమరాలు చి.శ్రేయ... పారిశ్రామికవేత్త కొసనం రామారావు - శ్రీమతి భారతి దంపతుల కుమార్తె కావడం విశేషం.

## స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం



విజయనగరం ఎల్లో సింగం న్యూస్

గౌరవ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఆదేశాలు మేరకు ప్రతినెల 3వ శనివారం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యకమాన్ని నిర్వహించుటలో భాగంగా విజయనగరం నగర పాలక సంస్థ వారి ఆధ్వర్యంలో "ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేద్దాం" అనే నినాదంతో ప్రతినెల 3వ శనివారం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యకమాన్ని నిర్వహించుటలో భాగంగా విజయనగరం నగర పాలక సంస్థ వారి ఆధ్వర్యంలో "ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేద్దాం" అనే నినాదంతో గంటస్తంభం జంక్షన్ నుండి బాలాజీ జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించి, తదుపరి సమావేశంలో పాల్గొన్న ముఖ్య అతిది, జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు శ్రీమతి వంగలపూడి అనిత , మరియు స్థానిక శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు పాల్గొన్నారు.

# కైకలూరు 117 వ బూత్ లో " సుపరిపాలన లో - తొలి అడుగు 4.1 కార్యక్రమం

కైకలూరు ఎల్లో సింగం న్యూస్

ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం కైకలూరు మండలం కైకలూరు 117 వ బూత్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు - ఉపముఖ్యమంత్రి వర్యులు శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ గారు - విద్యా ఐ.టి శాఖ మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ గారి సారథ్యం లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రజా హామీల కమిటి ఛైర్మన్ - మాజీ మంత్రి వర్యులు - కైకలూరు నియోజకవర్గ పెద్దాయన - శాసనభ్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్ళి " సుపరిపాలన లో - తొలి అడుగు 4.1 కార్యక్రమంలో " పాల్గొని సంవత్సరకాలం లో ప్రజలకు మంచి చేసిన ప్రభుత్వ కార్యక్రమాలను వివరించి సమస్యలను నమోదు చేయించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఆర్యవైశ్య వెల్ఫేర్ కార్పోరేషన్ డైరెక్టర్ పైడిమర్రి మాల్యాద్రి, తెలుగుదేశం పార్టీ నాయకులు వీరాబత్తిన సుధ,పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి రసూల్ ఖాన్, అద్దెపల్లి బ్రహ్మాజీ తదితరులు పాల్గొన్నారు.





# ప్లాస్టిక్ రహిత బ్యాగుల తయారీలో వరల్డ్ రికార్డ్ సాధిస్తాం

- స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి
- సే నో టు ప్లాస్టిక్ బ్యాగ్ అనే నినాదంతో ర్యాలీ
- ప్లాస్టిక్ రహిత బ్యాగ్ ల కేంద్రం ప్రారంభం.. ప్రజలకు అవగాహన
- డిస్కవరీ అనంతపురం అనిల్ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ రహిత బ్యాగులు పంపిణీ
- ఎవరైనా ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తే కేసుల నమోదుకు కూడా వెనుకాడం

అనంతపురంఎల్లో సింగం న్యూస్

ప్లాస్టిక్ రహిత బ్యాగులు తయారీలో త్వరలో వరల్డ్ సాధిస్తామని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. శనివారం నగరంలోని పాతవూరులో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మున్సిపల్, మెప్మా సిబ్బందితోపాటు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, టిడిపి నాయకులు పెద్ద ఎత్తున నగరంలో ర్యాలీ నిర్వహించారు. సే నో టు ప్లాస్టిక్ బ్యాగ్ అనే నినాదంతో ఓల్డ్ టౌన్ లోని గాంధీ విగ్రహం వరకు ఈ ప్రదర్శన సాగింది. అక్కడ ప్లాస్టిక్ రహిత నగరం కోసం తాము పని చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం నగరపాలక సంస్థ వద్ద మెప్మాతో పాటు డిస్కవరీ అనంతపురం అనిల్ ఆధ్వర్యంలో తయారు చేసిన ప్లాస్టిక్ రహిత బ్యాగుల కేంద్రాన్ని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రారంభించారు. ఇక్కడ ప్లాస్టిక్ కవర్లు, స్పూన్లు, ఇతర కప్పుల స్థానంలో ఏ వస్తువులు వినియోగించవచ్చో అన్నదానిపై అవగాహన కూడా కల్పించారు. డిస్కవరీ అనంతపురం అనిల్ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ రహిత బ్యాగులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ నగరంలో ఇప్పటికే 95% ప్లాస్టిక్ కవర్లను నిషేధించామని ఇంకా దీనికోసం బలంగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్లాస్టిక్ రహిత నగరంగా మార్చడమే తమ లక్ష్యం అన్నారు. మెప్మా ఆధ్వర్యంలో మహిళలు పాత చీరాలతో బ్యాగులు తయారు చేస్తున్నారన్నారు. వీటిని ఒక్కసారి మాత్రమే వాడకుండా వాష్ చేసుకుని మళ్లీ మళ్లీ వాడుకోవచ్చని అన్నారు. త్వరలోనే ఈ ప్లాస్టిక్ రహిత బ్యాగుల తయారీని పెద్ద ఎత్తున చేపడుతున్నామని ఇది ఒక వరల్డ్ రికార్డుగా నిలుస్తుందని ఎమ్మెల్యే దగ్గుపాటి ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికే ప్లాస్టిక్ కవర్ల వినియోగంపై అవగాహన కల్పిస్తున్నామని ఇంకా



ఎవరైనా ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తే కేసులు నమోదు చేసేందుకు కూడా వెనకాడమని ఎమ్మెల్యే దగ్గుపాటి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం మున్సిపల్ కమిషనర్ బాలస్వామి, అడిషనల్ కమీషనర్ పావని, మెప్మా పిడి విశ్వజ్యోతి, కార్పొరేటర్లు జనబలం బాబా, బాలాంజనేయులు, పద్మశాలి ఫెడరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మీనరసింహులు, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ పి ఎల్ ఎన్ మూర్తి, రజక కార్పొరేషన్ డైరెక్టర్ పరమేశ్వర్, మాజీ కార్పొరేటర్లు బల్లా పల్లవి, రంగాచారి, పావురాల శేఖర్, టిఎన్టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుర్రం నాగభూషణం, తెలుగుయువత జిల్లా ఉపాధ్యక్షుడు తొండపునాటి రమేష్, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, టిఎన్టియుసి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ మోహన్ కుమార్, దత్తాత్రేయ ఆలయ కమిటీ చైర్మన్, టిడిపి నాయకుడు రాయల్ మధు, టిడిపి నాయకులు సుంకన్న, కుళ్ళయప్ప, కంటాదేవి, రూపనగుడి రవి రాయల్, సుభాస్ చంద్రబోస్, ఆటో హబ్ దాదు, ముస్తాక్, శ్రీనివాస్ గౌడ్, మెప్మా సిబ్బంది, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కోడూరులో మోటర్ల దొంగల ముఠా అరెస్టు..!



కోడూరు. ఎల్లో సింగం న్యూస్

కోడూరు మండల పరిధిలో పలుచోట్ల ఆక్వా చెరువులపై మోటర్ లు దొంగతనం చేస్తున్న ముఠాని పోలీసులు అదుపులోకి ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. శుక్రవారం మోటర్లు దొంగలించి అవనిగడ్డ తీసుకు వెళుతున్న పిట్టలంక గ్రామానికి చెందిన శీలం కల్యాణ్ రాయ్, బావి శెట్టి వారి పాలెం గ్రామానికి శుక్రవారం మోటర్లు దొంగలించి అవనిగడ్డ తీసుకు వెళుతున్న బావి శెట్టి వారి పాలెం గ్రామానికి చెందిన,సింగంశెట్టి సాయి శ్రీనివాసరావు విశ్వనాధపల్లి గ్రామం వద్ద అదుపులోకి తీసుకున్నట్లు శనివారం కోడూరు ఇన్చార్జి ఎస్ఐ రాజేష్ తెలిపారు. వారి వద్ద రూ 1,35000/- విలువగల 12 మోటర్లు స్వాధీన పరుచుకుని వారిపై కేసు నమోదు చేశామన్నారు.ఇంకా కల్యాణ్ రాయ్ చెరువుల ఓనర్ అరెస్టు చేయాల్సి ఉందని తెలిపారు.

## 39వ డివిజన్ నాయకులు అందరికీ ఆదర్శంగా నిలిచారు

- 100% సుపరిపాలన పూర్తి చేసుకున్న వారికి ఎమ్మెల్యే దగ్గుపాటి సన్మానం
- 39వ డివిజన్ లో 100శాతం పూర్తి చేసిన 6మంది బూత్ ఇన్ ఛార్జ్ లు
- బూత్ ఇన్ ఛార్జ్ లు, డివిజన్ నాయకులకు సన్మానం, అభినందనలు
- వీరిని స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరు 100శాతం పూర్తి చేయాలన్న ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం ఎల్లో సింగం న్యూస్

అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని వంద శాతం పూర్తి చేసిన నాయకులకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సన్మానం చేశారు. 39వ డివిజన్ ఇన్ ఛార్జ్ చేపల హరి అధ్యర్యంలో 6బూత్ లలో సుపరిపాలనలో తొలిఅడుగు - ఇంటింటికి టిడిపి కార్యక్రమం 100 శాతం పూర్తైంది. ఇందులో 93పోలింగ్ బూత్ ఇన్ ఛార్జి సాయి నికిత్, జునైద్, 94 భూషణ, 95 ఉమా, 96 జమీర్, 97 గుణశేఖర్, 98 బోయ శ్రీనివాసులు, యూనిట్ ఇన్ ఛార్జ్ కరీం బాషా, డివిజన్ నాయకులు వడ్డే సోము, వినాయక్ రామ్ లు కీలకంగా పని చేశారు. శనివారం సుపరిపాలన పురోగతి పరిశీలించిన ఎమ్మెల్యే దగ్గుపాటి వంద శాతం పూర్తి నాయకులను అర్బన్ టీడీపీ కార్యాలయానికి పిలిపించారు. చేపల హరి ఆధ్వర్యంలో వీరందరికి శాలువాలు కప్పి సన్మానం చేశారు. సుపరిపాలన కార్యక్రమాన్ని అధిష్టానం ప్రతిష్టాత్మకంగా తీసుకుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. ఇలాంటి కార్యక్రమాన్ని రికార్డ్ టైంలోనే వందశాతం పూర్తి చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. మొత్తం 6 బూత్ ల ఇన్ ఛార్జిలను,





డివిజన్ నాయకులను అభినందించారు. వీరిని స్ఫూర్తిగా తీసుకుని మిగిలిన బూత్ లలో వంద శాతం పూర్తి చేయాలన్నారు. మరో 10రోజులు మాత్రమే గడువు ఉన్న నేపథ్యంలో పార్టీ నాయకులంతా ఈ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొనాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు.

# సాస ప్రోగ్రాంలో భాగంగా విచ్చేసిన స్టేట్ విజిలెన్స్ కమిషనర్

నందిగామ ఎల్లో సింగం

నందిగామ ఏరియా హాస్పిటల్ లో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ స్టేట్ విజిలెన్స్ కమిషనర్ బి.సి.కె నాయక్ నందిగామ మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి ఏరియా హాస్పిటల్ చైర్ పర్సన్ వేపూరి నాగేశ్వరరావు తదుపరి నందిగామ ఏరియా హాస్పిటల్ నోడల్ ఆఫీసర్ గా విచ్చేసిన బి సి కె నాయక్ వారు హాస్పిటల్ పరిసర ప్రాంతాలను పరిశీలించి రోగులకు తగిన ట్రీట్మెంట్ జరుగుతుందా లేదా అని పేషంట్లతో మాట్లాడి వారికి కావాల్సిన సౌలభ్యాల కల్పించాలని హాస్పటల్ సిబ్బందికి సూచనలు ఇచ్చారు తదుపరి ఏరియా హాస్పటల్



చైర్మన్ మాట్లాడుతూ భాగంగా సాసా ప్రోగ్రాంలో ప్రతి నెల మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ నివారణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని దీనిపై ప్రతి ఒక్కరు హాస్పటల్ల సిబ్బంది అవగాహన కలిగి అందరికీ అవగాహన కల్పించాలని ప్లాస్టిక్ భూతాన్ని తరిమి కొట్టేలాగా ప్రతి ఒక్కరు చర్య తీసుకోవాలని మనం వాడే వస్తువులకు ప్లాస్టిక్ ని దూరం చేయాలని హాస్పటల్ తరపున ప్రజల ఆరోగ్యమే మన శ్రేయస్కరమని భావిస్తూ హాస్పటల్ సిబ్బందికి ప్లాస్టిక్ ని దూరం చేయాలని హాస్పటల్ తరపున ప్రజల ఆరోగ్యమే మన శ్రేయస్కరమని భావిస్తూ హాస్పటల్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ప్రతి ఒక్కరిని ప్లాస్టిక్ కి దూరంగా ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ సూపర్నెంట్ డాక్టర్ వెంకటేశ్వరరావు ఆర్ ఎం ఓ డాక్టర్ రమేష్. డాక్టర్స్ హెడ్ సిస్టర్స్ హాస్పటల్ సిబ్బంది పాల్గొనడం జరిగింది

# సహకార వ్యవస్థలో రైతులకే అత్యంత ప్రాధాన్యం

## రంగన్నగూడెం పి.ఎ.సి.ఎస్. ప్రమాణ స్వీకారోత్సవంలో వెల్లడించిన ప్రజా ప్రతినిధులు, ఎన్.డి.ఎ. కూటమి నాయకులు







బాపులపాడుఎల్లో సింగం

కృష్ణాజిల్లా, బాపులపాడు మండలం, రంగన్నగూడెం గ్రామంలోని శ్రీ నేతాజీ ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం (పి.ఎ.సి.ఎస్.) నూతన ఛైర్మన్ గా కనకవల్లి శేషగిరిరావు, డైరెక్టర్లుగా సముద్రాల వరప్రసాద్, గండి శ్రీనివాసరావులు ఈరోజు సాయంత్రం సహకార భవనంలో ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకుల సమక్షంలో వేద పండితులతో శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా రంగన్నగూడెం కమ్యూనిటీ హాలులో నూతన పాలకవర్గ సభ్యులకు పండగ వాతావరణంలో అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ ప్రముఖులు నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్ ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు, గన్నవరం నియోజకవర్గ జనసేన సమన్వయకర్త చలమలశెట్టి రమేష్ బాబు, బాపులపాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దయాల రాజేశ్వరరావు, రాష్ట్ర తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి మూల్పూరి సాయికళ్యాణి, రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వాహక కార్యదర్శి గుండపనేని ఉమావరప్రసాద్ తదితరులు మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వంలోను, ప్రస్తుత ఎన్.డి.ఎ. ప్రభుత్వంలోను రైతులకు అధిక ప్రాధాన్యత ఇస్తూ సహకార రంగాన్ని బలోపేతం చేయటం జరిగిందని రంగన్నగూడెం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ఎంతోమంది దాతలు, పనిచేసిన అధ్యక్షుల సమర్ధతతో అభివృద్ధిలో అగ్రభాగాన వుందని దీన్ని టర్నోవర్ పెంచి బాపులపాడు మండలంలోనే ప్రథమ స్థానానికి తీసుకువెళ్ళాలని నూతన పాలకవర్గ సభ్యులకు సూచించారు. ఈ సభలో ఛైర్మన్, నూతన డైరెక్టర్లను ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, అధికారులు దుశ్శాలువలతో ఘనంగా సత్కరించి పుష్పగుచ్చాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగురైతు కార్యదర్శి వేములపల్లి శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ కసుకుర్తి రంగామణి, ఎం.పి.టి.సి. సభ్యులు పుసులూరి లక్ష్మీనారాయణ, మండల టి.డి.పి. ప్రధాన కార్యదర్శి పుట్టా సురేష్, కార్యనిర్వాహక కార్యదర్శి మొవ్వా వేణుగోపాల్, మండల జనసేన అధ్యక్షులు వడ్డి నాగేశ్వరరావు, రంగన్నగూడెం కోడూరుపాడు గ్రామ టి.డి.పి. అధ్యక్షులు పలగాని వీరాంజనేయులు, కొండపల్లి వెంకటేశ్వరరావు, పి.ఎ.సి.ఎస్. మాజీ అధ్యక్షులు తుమ్మల దశరథరామయ్య, ఉప సర్పంచ్ బెజవాడ వెంకట కృష్ణారావు, ఎం.పి.సి.ఎస్. అధ్యక్షులు మొవ్వా శ్రీనివాసరావు, రైతు ప్రముఖులు ఆర్నేపల్లి సూరిబాబు, కసుకుర్తి వెంకట శాస్త్రులు, బత్తిన గంగాధరరావు, కనకవల్లి యాకోబు, మందపాటి రాంబాబు, కె డి సి సి హనుమాన్ జంక్షన్ బ్రాంచ్ చీఫ్ మేనేజర్ యు అవినాష్, మేనేజర్ పి.సుధారాణి, రంగన్నగూడెం పి.ఏ.సి.ఎస్. కార్యదర్శి కసుకుర్తి వరలక్ష్మి, బ్యాంకు పరిధిలోని రంగన్నగూడెం, సింగన్న గూడెం, ఉమామహేశ్వరపురం, కోడూరుపాడు, శోభనాద్రిపురం గ్రామాల నుంచి రైతులు, ఖాతా దారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కైకలూరు 117 వ బూత్ లో సుపరిపాలన లో - తొలి అడుగు 4.1 కార్యక్రమం

కైకలూరు ఎల్లో సింగం

19-7-2025 ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం కైకలూరు మండలం కైకలూరు 117 వ బూత్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు - ఉపముఖ్యమంత్రి వర్యులు శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ గారు - విద్యా ఐ.టి శాఖ మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ గారి సారథ్యం లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రజా హామీల కమిటి ఛైర్మన్ - మాజీ మంత్రి వర్యులు - కైకలూరు నియోజకవర్గ పెద్దాయన - శాసనభ్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్ళి " సుపరిపాలన లో - తొలి అడుగు 4.1 కార్యక్రమంలో " పాల్గొని సంవత్సరకాలం లో ప్రజలకు మంచి చేసిన ప్రభుత్వ కార్యక్రమాలను వివరించి సమస్యలను నమోదు చేయించిన తెలుగుదేశం పార్టీ నాయకులు వీరాబత్తిన సుధ,పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి రసూల్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



# సుపరిపాలన లో తొలిఅడుగు

## ఇది ప్రజా ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమే ప్రభుత్వ లక్ష్యం

అవనిగడ్డ:: ఎల్లో సింగం న్యూస్

: . సుపరిపాలన లో తొలిఅడుగు కార్యక్రమంలో, అవనిగడ్డ 4 వ వార్డ్ బీసీ కాలనీలో, %ూవీజ% చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని, కూటమి ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు మరియు సాధించిన ప్రగతిఅమలు గూర్చి వివరించి ప్రజలకు తెలియజేశారు..ముఖ్య మంత్రి నారా చంద్రబాబు గారి నాయకత్వంలోని కూటమిప్రభుత్వం ప్రతి పేదవారి ఇంటికి ప్రభుత్వ పథకాలు అందించాలనే సంకల్పంతో పనిచేస్తుందన్నారు,ఏడాది కూటమి పాలనలో అన్ని వర్గాలవారు ఎంతో ఆనందంగా ఉన్నారని ముఖ్యంగా మహిళలు, వృద్ధులు,విద్యార్థులు,యువతకు నేరుగా సంక్షేమ ఫలాలు అందుతుండటం తో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి ప్రజలనుండి అనూహ్య స్పందన లభిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో, కర్ర సుధాకర్, పర్చూరు దుర్గాప్రసాద్, బండే కనకదుర్గ, నడకుదుటి కృష్ణ, బచ్చు కృష్ణకుమారి, బచ్చు హనుమాన్, విశ్వనాథపల్లి పాప, చెన్ను గురుమూర్తి, మేడికొండ విజయ్,మైల హరిబాబు, నలుకుర్తి వెంకటరావు, మట్ట విజయప్రసాద్, గ్యాలం శ్రీను, జాటా వత్తు శ్రీను, అంగోత్ శాంతి, సీతామహాలక్ష్మి, కమ్మిలి సుబ్రహ్మణ్యం, కొల్లూరి ఇమాన్యుల్, గాలం లంక బాబు, తదితరులు పాల్గొని, ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పథకాలు తెలియజేశారు..





## పూసపాటి అశోక్ గజపతి రాజుకలిసిన సహచర మంత్రివర్యులు



విజయనగరం :జులై 19::ఎల్లో సింగం న్యూస్

లిగోవా గవర్నర్ గా నియమితులైన శ్రీ పూసపాటి అశోక్ గజపతి రాజు కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. విజయనగరంలోని వారి కోటలో సహచర మంత్రివర్యులు శ్రీ కొండపల్లి శ్రీనివాస్ , ఎంపీ శ్రీ కలిశెట్టి అప్పలనాయుడు , శృంగవరపుకోట ఎమ్మెల్యే శ్రీమతి కోళ్ల లలితకుమారి ,డిసిఎంఎస్ చైర్మన్ శ్రీ గొంప కృష్ణ కలిసి సత్కరించుకోవడం జరిగింది. సుమారు 4 దశాబ్దాల రాజకీయ జీవితంలో మచ్చ లేని నాయకుడిగా నిలిచిన రాజు గారికి గవర్నర్ పదవి దక్కడం తెలుగు వారికి గర్వకారణంగా భావిస్తున్నాము.

## పంపిణీకి పరుపులు ను సిద్ధం చేసిన రోటరీ..

బొబ్బిలి బ్యూరో ఎల్లోసింగంప్రతినిధి...



బొబ్బిలి రోటరీ క్లబ్, అంతర్జాతీయ రోట రీ సంస్థ,బొబ్బిలి రో టరీ క్లబ్ సామాజిక సేవ విభాగంలో భా గంగా వసతి గృహా ల్లో ఉంటూ చదువు కుంటున్న బాల,బా లికలకు పరుపుల ను సిద్ధం చేసినట్లు రోటరీ జిల్లా చైర్మన్ జె సి రాజు, క్లబ్ కార్య నిర్వాహక డైరెక్టర్ సింద్రీ శ్రీనివాసన్ లు శనివారం ఒక ప్రకట నలో తెలియజేశారు. రూ.లక్ష 70 వేలు వి లువైన 150 పరుపు లను బొబ్బిలిలో ఉ న్న కళాశాల బాలికల వసతి గృహా విద్యా ర్థులకు రామభద్రపు రం మండలంలోని నెరేళ్ళవలస గిరిజన ఆశ్రమ పాఠశాల వి ద్యార్థులకు త్వరలో పంపిణీ చేయనున్న ట్లు తెలిపారు.అం దుకు అవసరమైన సంబంధిత అధికారుల అనుమతి తీసు కోనున్నట్లు వారు తెలియజేశారు.

# ఎత్తిపోతల పథకం మోటార్లు మరమత్తులకు సీఎం చంద్రబాబు నాయుడు రూ. 15 కోట్లు మంజూరు

**నందిగామ ఎల్లో సింగం**

జగ్గయ్యపేట, నందిగామ నియోజకవర్గం లోని 17 వేల ఎకరాలకు సాగునీరు అందించే వేదాద్రి కంచల ఎత్తిపోతల పథకాన్ని విజయవాడ ఎంపీ శ్రీ కేశినేని శివనాథ్ (చిన్ని) , ఉమ్మడి కృష్ణాజిల్లా కె డి సి సి బ్యాంక్ చైర్మన్ శ్రీ నెట్టెం రఘురాం ,ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య) , ఏపీ ఐడీసీ చైర్మన్ లీలా కృష్ణ కలిసి పరిశీలించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య .ఈ సందర్భంగా మాట్లాడుతూ..గత ఐదేళ్ల వైకాపా పాలనలో ఎత్తిపోతల పథకం మోటార్ల మరమ్మతులకు నిధులు కేటాయించకపోవడం వలన మూలన పడింది. ఈ పరిస్థితుల్లో కూటమి ప్రభుత్వం రాగానే ఎత్తిపోతల పథకం మోటార్లు మరమత్తులకు సీఎం చంద్రబాబు నాయుడు రూ. 15 కోట్లు మంజూరు చేశారు. నిధులు విడుదల అయ్యేలోపు కనీసం ఒక్క మోటార్ కైనా మరమ్మత్తులు చేసేందుకు చర్యలు చేపట్టామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ పరిస్థితుల్లో అధికారులతో కలిసి ప్రజాప్రతినిధులు ఎత్తిపోతల పథకాన్ని సందర్శించడం జరిగినది. అనంతరం రైతులతో మాట్లాడటం జరిగినది. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ చిన్ని మాట్లాడుతూ వేదాద్రి కంచల ఎత్తిపోతల పథకం మరమ్మత్తులకు తన ఎంపీ నిధుల నుంచి 30 లక్షల రూపాయలు నిధులు కేటాయిస్తున్నట్లు తెలియజేశారు. ఈ నిధులతో ఒక మోటారు మరమ్మతులు చేసి ఈ ఖరీఫ్ కు సాగునీరిందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా సీఎం ఇచ్చిన హామీ మేరకు 15 కోట్ల రూపాయలు వెంటనే మంజూరు చేసేందుకు ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపుతామని చెప్పారు. అదేవిధంగా జగ్గయ్యపేట వద్ద కృష్ణా నదిపై 400 కోట్ల రూపాయలతో వేదాద్రి స్కీమును ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం జీవో జారీ చేసిందని వెల్లడించారు.ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య మాట్లాడుతూ వేదాద్రి ఎత్తిపోతల పథకం మరమ్మతులకు ఎం. పి నిధుల నుంచి రూ .30 లక్షలు నిధులు మంజూరు కు ఎంపీ కేశినేని శివనాథ్ హామీ



ఇవటం పై సంతోషం వ్యక్తంచేశారు. పూర్తి స్థాయి మర్మతులకు ప్రభుత్వం రూ 15 కోట్లు మంజూరు కు తిరిగి ప్రతిపాదను పంపుతున్నట్లు తెలిపారు. సీఎం చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు నిధులు మంజూరు చేస్తారాని అన్నారు. ఈ ఖరీఫ్ లో సాగు నీరు అందించే అవకాశం ఉందని చెప్పారు

## మడితాడు కస్వాల్లో డ్రైనేజీ పరిశీలన



**సుండుపల్లె ఎల్లో సింగం**

అన్నమయ్య జిల్లా సుండుపల్లె మండలం కూత దూరంలో మడితాడు గ్రామం పంచాయతీలో దోమ కాటుతో పలు రకాల జ్వరాలు వచ్చే అవకాశం ఉందని ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలని రాయవరం వైద్య అధికారి శేఖర్ రెడ్డి తెలిపారు. శనివారం మండలంలోని మడితాడు కస్వాలో ఆయన పర్యటించారు. మడితాడు కస్వాలో మురికి నీటి కాలువ ప్రవహిస్తుండడం వలన దోమలు అధికంగా ఉన్నాయని వాటి వలన స్థానికులు ఇబ్బందులు పడే అవకాశం ఉందన్నారు. నీరు నిలువ లేకుండా చూడాలని స్థానికులు కోరారు. డ్రైనేజీ వ్యవస్థ ఊరిలో లేకపోవడం వలన ఈ మురికి కంపును భరించాల్సి వస్తోందని స్థానికులు వైద్యాధికారుల దృష్టికి తీసుకొచ్చారు. పలు కుటుంబాలకు ఇప్పటికే జ్వరాలతో ఇబ్బందులు పడుతున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎం పి హెచ్ ఈ ఓ వీరనారాయణ, టిడిపి నాయకుడు సయ్యద్ ఖదీర్ రూప వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అన్న క్యాంటీన్లో ఎటువంటి మరమ్మతులు ఉండరాదు



**విజయవాడ,ఎల్లో సింగం**

నగర పరిధిలో గల అన్న క్యాంటీన్లలో ఎటువంటి మరమ్మత్తులు ఉండరాదని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం శనివారం మధ్యాహ్నం పటమట వద్దగల అన్న క్యాంటీన్ ను క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అన్న క్యాంటీన్లో విజయవాడ నగరపాలక సంస్థ వారు కల్పించే సౌకర్యాలలో ఎటువంటి ఇబ్బందులు ఉండకూడదని, ఎక్కడ మరమ్మతులు వచ్చినా వెంటనే పూర్తి చేసి ఎటువంటి లోపాలు లేకుండా చూసుకోవాలని, ఎటువంటి నిర్మాణ మరమ్మతులైన త్వరగా పూర్తి చేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని అన్నారు. ప్రతిరోజు నోడల్ ఆఫీసర్లు తమ తమ అన్న క్యాంటీన్లను పరిశీలించి ఎటువంటి మరమ్మత్తులు లేకుండా చూసుకోవాలని, ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలని, ఆహారంలో నాణ్యత, పారిశుద్ధ్య నిర్వహణ కచ్చితంగా ఉండేటట్టు చూసుకోవాలని అన్నారు. ఈ పర్యటనలో చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె. అర్జున రావు, సిబ్బంది పాల్గొన్నారు.

## బ్యాంక్ ఆఫ్ బరోడా వ్యవస్థాపక దినోత్సవం



**మచిలీపట్నం ఎల్లో సింగం19/ జులై**

బ్యాంక్ ఆఫ్ బరోడా వ్యవస్థాపక దినోత్సవాన్ని శనివారం బ్యాంక్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. 1908 జూలై 20న మహారాజా సయాజీరావ్ గైక్వాడ్ %×××% స్థాపించిన బ్యాంక్ ఆఫ్ బరోడా, భారతదేశంలోని ప్రముఖ వాణిజ్య బ్యాంకులలో ఒకటి. 63.97% వాటాతో ఇది ప్రధానంగా భారత ప్రభుత్వంకు చెందినది. బ్యాంక్ 17 దేశాల్లోని 5 ఖండాల్లో విస్తరించిన 70,000 టచ్ పాయింట్లు ద్వారా డిజిటల్ బ్యాంకింగ్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా 165 మిలియన్లకు పైగా గ్లోబల్ కస్టమర్లకు సేవలందిస్తోంది. ఈ ప్లాట్‌ఫారమ్‌లు అన్ని బ్యాంకింగ్ ఉత్పత్తులు సేవలను సులభంగా, అవాంతరాలు లేకుండా అందిస్తాయి. బ్యాంక్ యొక్క దృష్టి విభిన్న కస్టమర్ల ఆశయాలకు సరిపోతుంది వారి లావాదేవీలలో నమ్మకం భద్రతను కలిగించాలనే లక్ష్యాన్ని కలిగి ఉంది. ఇది భారతదేశపు ప్రముఖ జాతీయీకృత బ్యాంక్ రెండవ అతిపెద్ద పబ్లిక్ సెక్టార్ బ్యాంక్. దేశవ్యాప్తంగా 8,687 శాఖలు 11,000 %ఖూవీ%లు కలిగి ఉన్న మా విస్తృత నెట్‌వర్క్‌ను మేము గర్వంగా నిర్వహిస్తున్నాము. అంతర్జాతీయంగా 17 దేశాల్లో మా ప్రాముఖ్యతతో మేము “ఇండియాస్ ఇంటర్నేషనల్ బ్యాంక్” అనే బిరుదును పొందాము. మా బ్యాంక్ ఐ బి ఈ ఎక్స్ ఇండియా 2025 బి ఎఫ్ ఎస్ ఐ టెక్నాలజీ అవార్డ్స్ వంటి పురస్కారాలను పొందింది మరియు 2024-25 ఆర్థిక సంవత్సరానికి డిజిటల్ పేమెంట్స్ అవార్డ్స్లో పబ్లిక్ సెక్టార్ కేటగిరీలో రెండవ స్థానం సాధించింది. ఈ అవార్డులు ఆర్థిక సేవల విభాగం (%ణఖీూ%), ఆర్థిక మంత్రిత్వ శాఖ ద్వారా అందించబడ్డాయి. మార్చి 2025 నాటికి ?27.00 లక్ష కోట్లకు మించి మొత్తం వ్యాపారం మరియు ?19,581 కోట్ల నికర లాభంతో, మా ఆర్థిక బలాన్ని ఇది ప్రతిబింబిస్తుంది. ఇది మా నాణ్యతకు, దేశీయంగా మరియు అంతర్జాతీయంగా విస్తృత బ్యాంకింగ్ అవసరాలను మద్దతు ఇచ్చే సామర్థ్యానికి నిదర్శనం. ఈ కార్యక్రమములో చీఫ్ మేనేజర్ , బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భని పురస్కరించుకుని , మచిలీపట్నం శాఖ చీఫ్ మేనేజర్ ప్రజలను బ్యాంకు అందిస్తునన్ను సేవలు వినియోగించుకోవాలని కోరడమైనది. ముఖ్యంగా బ్యాంకు ప్రజల అవసరాలు అనుగుణంగా గృహ రుణాలు, విద్యా రుణాలు, వ్యవసాయ రుణాలు, వాహన రుణాలు, వ్యాపార రుణాలు, బంగారం పై రుణాలు అక్కర్షణీయమైన వడ్డీ రేట్ల కు ఇస్తుంది అని పేర్కొన్నారు.

## పామర్రు లో మేరా యువభారత్ ఆధ్వర్యంలోవరల్డ్ సిల్క్ కార్యక్రమం

**మచిలీపట్నం. ఎల్లో సింగం 19/ జూన్**



కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడా మంత్రిత్వశాఖ శాఖ మేరా యువభారత్ మై భారత్ మరియు కృష్ణ జిల్లా స్కిల్ డెవలప్మెంట్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం వరల్డ్ యూత్ స్కిల్ డే కార్యక్రమం నిర్వహించడం జరిగిందిఈ కార్యక్రమంలో మేరా యవ భారత్ మై భారత్ ప్రతి ఒక్కరూ మైభారత్ పోర్టల్ రిజిస్టర్ కావాలని తద్వారా అనేక కార్యక్రమాలను మై భారత్ పోర్టల్ ద్వారా నేర్చుకోవాలని ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ మరియు వెబ్ డిజైన్ యాప్ డెవలప్మెంట్ వంటి అనేక అంశాలను జోడించి యువతకు అందించడం జరుగుతుందని అన్నారుఈ కార్యక్రమనికి పామర్రు పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ వి. రజేంద్ర ప్రసాద్ ముఖ్య అతిధిగా విచ్చేసి మాట్లాడుతూ ఏపీ స్కిల్ డెవలప్మెంట్ ద్వారా అనేక ఏఐ ఆధారిత కోర్సులను విద్యార్థులకు మరియు యువతకు అందించడం జరుగుతుందని ప్రముఖ ఎక్స్పర్ట్స్ తో ఎప్పటికప్పుడు వారికి ఎక్స్పీరియన్స్ లెర్నింగ్ ఇవ్వడం ద్వారా వారు జీవితంలో మంచి అవకాశాలు పొందుతారని అని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎచ్. మ్ సిస్టర్. వలస సెబస్టాన్. స్టాప్ ప్రసిడెంట్. శ్రీనివాసరావు. ఆకూరి శ్వేతా.తదితరులు పాల్గొన్నారు ప్రతిభ వంతులైనా విద్యార్థిని లకు సర్టిఫికెట్స్ ను అందజేశారు

# ఇందుకూరుపేట సర్వసభ్య సమావేశంలో గందరగోళం

**- పలువురు అధికారులపై మండిపాటు...**
**- హాజరుకాని అధికారులకు షోకాజ్**
**- సత్యసాయి మంచినీటిపై ప్రస్తావించిన నూతన సొసైటీ ప్రెసిడెంట్ మాగాపు బాబురావు**




**దేవిపట్నం జూలై 19(ఎల్లో సింగం ప్రతినిధి):** అల్లూరి జిల్లా రంపచోడవరం నియోజకవర్గంలోని దేవిపట్నం మండలం ఇందుకూరుపేట గ్రామంలో శనివారం నిర్వహించిన సర్వసభ్య సమావేశం ఎంపీపీ కుంజం మురళి ఆధ్వర్యంలో రస బసగా కొనసాగింది. ఈ సమావేశంలో ఎంపీడీవో,సచివాలయ సిబ్బంది, పాల్గొనగా పలు సంఘటనలు చోటుచేసుకున్నాయి. వివరాల్లోకెళ్తే, గత అధికారుల తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తమైంది. సభలో పాల్గొనాల్సిన పంచాయతీ అధికారులు గైర్హాజరవడంతో ఎంపీడీవో వారు షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు సమాచారం. అధికారుల నిర్లక్ష్యంపై పలువురు మండిపడ్డారు. ముఖ్యంగా టీడీపీ నుండి నూతనంగా ఎన్నికైన సొసైటీ ప్రెసిడెంట్లు మాగపు బాబురావు, కొండ్ల చిన్న కొండారెడ్డి అధికారుల పనితీరుపై ప్రశ్నల వర్షం కురిపించారు.సమావేశంలో అభివృద్ధి పనులపై చర్చ జరగాల్సిన వైఖరితో సమావేశం రసాభాసగా మారిందని పలువురు వాఖ్యానించారు...

# 20 వేలు లంచం ఏసీబీ అధికారులకు చిక్కిన తీసుకుంటూ సీనియర్






**కైకలూరు ఎల్లో సింగం న్యూస్ ప్రతినిధి:::** ఏలూరు జిల్లా కైకలూరు సబ్ ట్రెజరీ కార్యాలయంలో శనివారం ఆకస్మికంగా ఏసీబీ దాడులు జరిగాయి. ఎసిబి అధికారులు వివరాలు మేరకు కైకలూరు పట్టణానికి చెందిన షేక్ అబ్దుల్ సుభాని (69) రెవిన్యూ శాఖలో అటెండర్ గా విధులు నిర్వహించేవారు. 2016లో రిటైర్డ్ అయ్యారు. వివిధ కారణాల వలన పింఛన్ ఖరారు కాకపోవడంతో 9 సంవత్సరాలుగా పింఛన్ ప్రాసెస్ జరుగుతూ మూడు నెలల క్రితం ఏలూరు ట్రెజరీ కార్యాలయం నుండి కైకలూరు సబ్ ట్రెజరీ ఆఫీస్ కు పెంక్షన్ మరియు గ్రాట్యూటీ అనే రెండు బిల్లులను ప్రాసెస్ చేయాలని రావడం జరిగింది. దీంతో ఫిర్యాదు షేక్ సుభాని కైకలూరు సబ్ ట్రెజరీ సీనియర్ అకౌంటెంట్ గా పనిచేస్తున్న కె. హనుమంతరావును కలవగా ఫైల్ చెక్ చేసి రూ 33 లక్షలకు గాను సుమారు 2 పర్సంటేజ్ అనగా రూ 66 వేలు ఇస్తే బిల్లు చేస్తామని డిమాండ్ చేయడంతో ఫిర్యాదు చివరికి రూ 55 వేలకు ఒప్పందం కుదుర్చుకున్నారు. మొదట విడతగా జూన్ 27వ తేదీన రూ 10 వేలు అందజేయడంతో ఈనెల రెండవ తేదీ అనగా రూ 26 లక్షలు బిల్ మంజూరు చేసి సుభాని ఖాతాలో ట్రాన్స్ఫర్ చేయడం జరిగింది. ఫిర్యాదు సుభాని ఇదేంటి ఇంకా రూ 6 లక్షలు పెండింగ్ ఉంచారని హనుమంతరావును అడుగుగా మిగిలిన రూ 45 వేల్లో ఇంకో రూ 20 వేలు ముందుగా ఇస్తే బిల్లు చేస్తామని డిమాండ్ చేయడంతో చేసేదేమీ లేక రూ 20 వేలు ఇస్తానని మిగిలినవి పని పూర్తయ్యాక ఇవ్వమనడంతో ఒప్పందం కుదుర్చుకుని ఫిర్యాదు సుభాని ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. దీంతో ఏసీబీ అధికారులు పథకం ప్రకారం శనివారం దాడి చేయగా ట్రెజరీ సీనియర్ అకౌంటెంట్ రూ .20 వేలు లంచం తీసుకుంటుండగా పట్టుబడ్డారు. ఈ సందర్భంగా ఏసీబీ ఏలూరు డి.ఎస్.పి వి సుబ్బరాజు మాట్లాడుతూ కైకలూరు పరిసర ప్రాంతాల్లో ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా లంచం అడిగితే అవినీతి నిరోధక శాఖ అధికారులను ఆశ్రయించాలని కోరారు.

# జామి తహసీల్దార్ పై ప్రజా ప్రతినిధులు ఆగ్రహం

## మండల తహసీల్దార్ పై జామి మండల సర్పంచులు,ఎంపీటీసీలు ఆగ్రహం వ్యక్తం చేశారు



**విజయనగరం, 19ఎల్లో సింగం ప్రతినిధి** శనివారం ఎంపీపీ అరుణ ఆధ్వర్యంలో జరిగిన మండల సర్వసభ్య సమావేశం రసాబసగా జరిగింది. ఈ సమావేశంలో గొడికొమ్ము సర్పంచ్ పిల్లల భవాని మాట్లాడుతూ గడచిన 25 ఏళ్లుగా ప్రభుత్వ స్థలములో కొందరు రైతులు పశువుల షెడ్డు లు వేసుకొని వాటితోనే జీవనం సాగిస్తున్నారు. అయితే దీనిని కొద్ది రోజుల క్రితం తహసీల్దార్ కృష్ణంరాజు ఎవరో ఫిర్యాదు ఇచ్చారని వాటిని యుద్ద ప్రాతిపదికన కూల్చడం ఏంటి అని నిలదీశారు."నేటికీ చెరువులు ఆకర్మణా గురయ్యాయి అని పిర్యాదు చేసి 7 నెలలు అవుతున్నా ఇంత వరకు వాటిపై ఎటువంటి చర్యలు తుసుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆకర్మణ గురుఅయిన చెరువువులు ల్లో మామిడి తోట మరియు ఎర్రచందనం, నీళగిరి తోట, కొంత మేరకు వారిచేసు సాగుచేస్తున్నారు. మిగతా కొంత భూమిలో లే అవుట్ కూడా వేశారని తెలియజేసారు. ఇంత ఆక్రమణ గురుయినా తహసీల్దార్ ఎందువల్ల వాటిని తొలగించలేదు కండీ%శీ%చారు.ప్రభుత్వ ఆస్తులు ను కాపాడవలిసిన రెవిన్యూ వ్యవస్తే ఈవిదంగా వ్యహరిస్తే మరి ఇంకెవరికి చెప్పాలి అని దిక్కు తోచని పరిస్థితి లో ఉన్నాము అని ఆగ్రహం వ్యక్తం చేశారు". ఇదే సమయంలో పలు గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు రెవెన్యూ అధికారులును సిబ్బందిని జామి మండల కేంద్రంలోనూ మండలంలోనూ పలు గ్రామాల్లో ప్రభుత్వ స్థలాలు పెద్ద ఎత్తున ఆక్రమణకు జరిగి ఉన్నాయని వాటిని తొలగించాలని కోరారు. రైతులు పశువుల షెడ్లు కూల్చడం దారుణం అన్నారు.ఈ విషయంపై తహసీల్దార్ మాట్లాడుతూ గ్రామానికి చెందిన ఒక వ్యక్తి పదేపదే ఫిర్యాదు చేయడంతో నోటీసులు ఇచ్చే కూల్చామన్నారు.ఈ సమావేశంకు ఎక్సైజ్ అధికారులు హాజరు కాకపోవడంపై సభ్యులు తప్పుపట్టారు. వెంటనే ప్రభుత్వ స్థలాల్లో ఉన్న ఆక్రమణలు తొలగించాలని కోరారు.కార్యక్రమంలో జడ్పిటిసి సరయు,సభ్యులు ఎంపీడీవో నాయుడుతదితరులు పాల్గున్నారు.

# సుపరిపాలన తొలిఅడుగు డోర్ టు డోర్ కార్యక్రమం- ఇంచార్జ్ పడాల. భూదేవి

**సీతంపేట జూలై 19(ఎల్లో సింగం)** తెలుగు దేశం పార్టీజాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుదు ఆదేశానుసారం 30రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా సుపరిపాలనకు తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. సీతంపేట మండలం చినబగ్గకోలని, గ్రామంలో తొలిఅడుగు కార్యక్రమంలో నియోజకవర్గం ఇంచార్జ్ పడాల. భూదేవిపాల్గొని ఇంటింటికి వెళ్లి టీడీపీ ఈ ఏడాదిలోఅమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలనువివరిస్తూ కరపత్రాన్ని పంపిణీ చేసారు.గ్రామంలో పండుగ వాతావరణంలో సుపరిపాలనకు తొలిఅడుగు డోర్ టు డోర్కార్యక్రమం భాగంగా తల్లికి వందనం పెన్షన్స్ ల్యాండ్ టైటిలింగ్ చట్టం రద్దు స్కాలర్ షిప్ డిఎస్సీ లో 1637 పోస్టులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చే సంక్షేమ అభివృద్ధి రెండు కళ్లు గా ముందుకు పోతున్నారు.అలాగే ఆగస్ట్ 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని ఇంచార్జీ భూదేవి చెప్పారు.ఈ కార్యక్రమంలో



టీడీపీపాలకొండ మండల కన్వినర్. గండి రామినాయుడు, మాజీ మండల అధ్యక్షులు వంజరాపు ఈశ్వరరావు, భాస్కర రావు,ఏఎంసి డైరెక్టర్ మూర మోహనరావు, సవరమంగయ్య, స్థానిక నాయకులు మంగయ్య,మాధవరావు,సూర్యం, సింగన్న, రామయ్య,మహిళలు పాల్గొన్నారు.

# స్వచ్ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర దిశగా కడ కార్యలయంలో అవగాహన కార్యక్రమం...



**కుప్పం జూలై 19 /(ఏల్లో సింగం)** కుప్పం నియోజకవర్గంలోని కంగుంది పంచాయతీ పరిధిలో స్వచ్ఛత, ప్లాస్టిక్ నిర్మూలన మరియు వ్యర్థాల నిర్వహణపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాధమిక ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొని పల్లె స్వచ్ఛతపై సందేశాన్ని ప్రజలకు వినిపించారు. విద్యార్థులు ఊరంతా ర్యాలీ నిర్వహించి, పారిశుద్ధ్యంపై నినాదాలు చేసి ప్రజల్లో చైతన్యం కలిగించారు.

ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు హాజరై విద్యార్థులను అభినందించారు. స్వచ్ఛమైన సమాజ నిర్మాణం కోసం ఈ తరహా కార్యక్రమాలు గ్రామస్థాయిలో నిర్వహించడం అభినందనీయం అని వారు తెలిపారు.

# పచ్చదనాన్ని పెంచుకుందాం పర్యావరణాన్ని కాపాడుకుందాం




**కుప్పం: జూలై 19/(ఏలో సింగం)** పర్యావరణ పరిరక్షణ సామాజిక బాధ్యత... పర్యావరణ పరిరక్షణ అనేది సామాజిక బాధ్యత అని కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వి చిదంబరం తెలియజేశారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం లో భాగంగా ప్రతి మూడవ శనివారం నిర్వహించే పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమాన్ని కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ చెట్లను కాపాడితే అది మనలను కాపాడుతుందని కాబట్టి ప్రజలు విరివిగా చెట్లు నాటి పెంచాలని సూచించారు. అదేవిధంగా ప్లాస్టిక్ రహిత సమాజాన్ని స్థాపించడానికి విద్యార్థులు ప్రజలలో అవగాహన పెంపొందించాలని తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో మొక్కలు నాటి నీరు పోశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ప్రదీప్ కుమార్, అధ్యాపకులు డాక్టర్ రాజ్యలక్ష్మి, డాక్టర్ మాధవి, డాక్టర్ చంద్రబాబు, ఇతర అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతి శనివారం "అన్న ఎన్టీఆర్ గారికి "నివాళులు అర్పిచడం లో భాగంగా!



YELLOW SINGAM (VEERAMACHINENI BROADCASTING PRIVATE LIMITED) CHIEF EDITOR: VEERAMACHINENI SURYA CHOWDARY ADDRESS :40-9-99, Ramakrupa complex, Sai Nagar, Benz Circle, Vijayawada, Andhrapradesh, Pin: 520010 CELL: 9949093032 Email: yellowsingamcbn@gmail.com Website: www.yellowsingam.in